# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 25, అక్టోబర్ 2023 | 16 పేజీలు


అంగరంగ వైభవంగా

## రావణాసుర వధ వేడుకలు

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



*తొర్రూరు,అక్టోబర్ 24,ప్రభాతవార్త*

పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు శక్తి స్థలం వద్ద ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో అదే విధంగా యతిరాజారావు పార్క్‌లో సోమవారం రాత్రి రావణాసుర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య..

2లో..

# మేడిగడ్డ బ్యారేజ్‌ను సందర్శించిన...

# కేంద్ర బృందం

వివరాలు 2 లో..

- పిల్లర్ కింద భారీ శబ్దంతో కుట్రకోణం ఉందనే అనుమానం..!
- 3,4 సెక్షన్‌ల కింద కేసు నమోదు..
- కుంగిపోయిన 20పిల్లర్
- 5అడుగుల మేర కుంగినట్లు నిపుణుల బృందం అనుమానం...!?





*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడిగడ్డ ప్రాజెక్టు ఇటీవల ప్రమాదకరంగా మారడంతో కేంద్ర జల సంఘం సభ్యులు అనిల్ జెయిన్ బృందం మంగళవారం పరిశీలించింది. కుంగిపోయిన ఫిల్లర్‌ను వారు పరిశీలించారు. కుంగిపోయిన 20ఫిల్లర్ 5అడుగుల మేర కుంగినట్లు నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అదలా ఉండగా.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కీలక ప్రకటన చేశారు. ఎలాంటి కుట్ర కోణం లేదని తేల్చిచెప్పారు. బ్యారేజీ ఫిల్లర్‌లు కుంగడం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని అన్నారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ ఫిల్లర్‌లు కుంగడంతో నీటిపారుదల శాఖ అధికారి ఇచ్చిన పిటిషన్ మేరకు పోలీసులు మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో 174/2023యూ/ఎస్ ఐపీసీ427, సెక్షన్3పీడీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. 23వ తేదీన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 22న సాయంత్రం 6:30గంటల సమయంలో వంతెన వంగినట్లు అధికారులు గుర్తించారని జిల్లా ఎస్పీ...

2 లో..

అంతా మా యిష్టం

**బెల్టుషాపుల నిర్వహణలో వైన్స్ యాజమాన్యాల దందా**

**ఎన్నికల కోడైనా అధికారుల ఆదేశాలైనా మా లెక్కలు వేరే..?**

**మామూళ్లతో సరి ఆదేశాలు హరి**

2 లో..

# మా రూటే.....

# సపరేటు

2వ పేజీలో...



*ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్*

వడ్డించేవారు మనోళ్లయితే ఇంకేముంది అంతా మన ఇష్టమే కదా అడిగేవారే ప్రశ్నించేవారే దందాకు సై అంటే ఇక అడ్డేముంది అది ఏ దందా అయి నా మూడు పువ్వులు ఆరుకాయలు అన్నట్లే కదా వీరు మద్యం సిండికేట్లలో గడించిన అనుభవాన్ని అంతా రంగరించి అమలుచేస్తున్నారు కీతవారిగూడెం మద్యం దుకాణాల పరిధిలో నిర్వహించే బెల్టు షాపుల నుంచి అక్రమ మద్యం సరఫరా వరకు యదేచ్ఛగా దందా చేస్తున్నారు. ఇదేమటని ప్రశ్నించేవారు అక్రమాలకు అడుట్టవేసే అధికారులు మామూళ్ల మత్తులో తేలాడుతున్నారు నెలరోజుల క్రితం వరకు అధికార పార్టీ అండదండలతో దందా సాగించిన వీరంతా ఇప్పుడు కూడా అదే లెవల్లో కొనసాగించటమే ఆశ్చర్యకరమైన విషయం ఎందుకంటే ప్రస్తుతం ఎన్నికల కోడ్

# ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన...

# మంత్రి ఎర్రబెల్లి

**పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే**



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసిఆర్ పాల్గొననున్న వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ స్థలాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరిశీలించారు. గ్రేటర్ వరంగల్ 44 డివిజన్ పరిధిలోని భట్టుపల్లిలలోని ఎస్సార్ కళాశాల పక్కన ఉన్న మైదానంలో 27వ తేది మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించనున్న వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసిఆర్ పాల్గొంటారని తెలిపారు...

16లో..

# మేడిగడ్డ బ్యారేజ్‌ను సందర్శించిన కేంద్ర బృందం

**మొదటి పేజీ తరువాయి :**

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కీలక ప్రకటన చేశారు. ఎలాంటి కుట్ర కోణం లేదని తేల్చిచెప్పారు. బ్యారేజీ ఫిల్లర్‌లు కుంగడం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని అన్నారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ ఫిల్లర్‌లు కుంగడంతో నీటిపారుదల శాఖ అధికారి ఇచ్చిన పిటిషన్ మేరకు పోలీసులు మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో 174/2023యూ/ఎస్ ఐపీసీ427, సెక్షన్3పీడీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. 23వ తేదీన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 22న సాయంత్రం 6:30గంటల సమయంలో వంతెన వంగినట్లు అధికారులు గుర్తించారని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. విచారణలో ఫిల్లర్లలో పగుళ్ల కనిపించినట్లు గుర్తించామని చెప్పారు. అన్ని కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని నీటి పారుదల శాఖ ఏఈ ఫిర్యాదు ఇచ్చా రన్నారు. బ్యారేజ్ వంతెన కృంగి పోయిన కారణంగా పోలీసులు వాహనాల రాకపోకలను నిలిపివే శామని అన్నారు.





# అంగరంగ వైభవంగా రావణాసుర వధ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి :**

ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకం రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదా యాలను పరిరక్షించు కోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నాడు సమాజ పరిరక్షణ కోసం శ్రీరాముడు రావణాసురుడిని వధించి లోక కళ్యాణం కోసం పాటు పడడం జరిగిందన్నారు. ప్రజలు చెడు మార్గాల వైపు వెళ్ళకుండా మంచి మార్గంలో వెళ్ళాలని కోరారు. తొర్రూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందు నిలపడం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో పూర్తి కావాల్సిన అభివృద్ధి పనులు అనేకం ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలోనే తొర్రూరును మోడల్ మున్సిపల్‌గా మార్చడం కోసం కృషి



చేస్తా ని తెలిపారు. ప్రజలంతా మరొసారి తనకు ఆశీ ర్వాదం అందించాలని కోరారు. గత 20 సంవత్స రాలుగా డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వ ర్యంలో రావణాసుర వధ వేడుకలు నిర్వ హించడం అభి నందనీయమని కొని యాడారు. జబర్ధస్త్ కళాకారుడు రాజమౌళి, ప్రముఖ యాంకర్ రాము లమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షనగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఉత్సవ కల్చరల్ డెవలప్మెంట్ సొసైటి ప్రతినిధులు మాజీ సర్పంచ్ ధరావత్ రాజేశ్ నాయక్, కుర్ర శ్రీనివాస్ గౌడ్, బిజ్జాల అనిల్, గౌరి శంకర్, ధరావత్ జైసింగ్, సోమేశ్వర్, సురేష్, నడిగడ్డ శ్రీనివాస్, జిలుకర సురేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతి నిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మా రూటే సెపరేటు

**మొదటి పేజీ తరువాయి :**

ప్రశ్నించేవారు అక్రమాలకు అడుట్టవేసే అధికారులు మామూళ్ల మత్తులో తేలాడుతున్నారు నెలరోజుల క్రితం వరకు అధికార పార్టీ అండదండలతో దందా సాగించిన వీరంతా ఇప్పుడు కూడా అదే లెవల్లో కొనసాగించటమే ఆశ్చర్యకరమైన విషయం ఎందుకంటే ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉంది అయితే ఏమి మాకు ఎన్నికల కోడ్ అయినా ఇంకే దైనా సరే మా లెక్కలు మాకుంటాయి అంటు దందాను సాగిస్తున్నారు. వాడ వాడలా బెల్టు షాపులు జంకు గొంకు లేకుండా నడుపుతున్నారు. ఎన్నికల కోడ్ ప్రారంభంలో సంబంధిత అధికారులు కాస్తంత హడావడి చేసి బెల్టు షాపులు బందు చేసినట్లు చేశారు. కాని ముందు గేటు వేసి ఉంటుంది వెనక నుంచి దందా కొనసాగుతుంది. మద్యం ప్రియులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహణ సాగుతూనే ఉన్నాయి. దీనిపై ఎవరైనా పిర్యాదు చేస్తే అధికారలు రాక నిర్వాహకులకు ముందే సమాచారం అందు తుందంటే అధికారులు వైన్ యాజ మాన్యం బెల్టు షాపు నిర్వాహకులు ఎలాంటి రిలేషన్‌షిప్ మెయింటెన్ చేస్తున్నారో ఇట్టే తెలుస్తుంది. మద్యం దుకాణాల్లో మరి మరొక ముంద డుగు వేసి ఖర్చు తగ్గించే ందుకు మైనర్‌లతో మద్యం అమ్మకాలు సాగిస్తున్నారన్న ఆరోపణ లున్నాయి. రాజకీయ చైతన్యవంతమైన ఈగ్రామాల్లో అడ్డు అదుపు లేకుండా బెల్టు దుకాణాలలో మద్యం అమ్మకాలు చాటుగా సాగిస్తున్నప్పటికి పట్టించు కునే నాథుడే కరువయ్యారు. ఎన్నికల వేళ సమస్యాత్మక గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అందరికి తెలిసిందే. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో చిన్నచితక గొడవలు జరుగు తున్నాయి. అసలే ఎన్నికలు, ఈపరిస్థితులలో గ్రామాల్లో 24 గంటలు మద్యం బెల్టు దుకాణాల ద్వారా అందు బాటులో ఉంటు



ందంటే అధికారులు గ్రామాలకు ఏం మెసేజ్ ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### బెల్టు షాపులలో అధిక ధరలు

గ్రామాల్లో నిర్వహించే బెల్టు దుకాణాలలో ఎంఆర్‌పి కంటే 20 నుంచి 30 రూపాయల వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మద్యం దుకాణంలో దొరకని మందు బెల్టుషాపుల్లో దొరుకుతుందంటే పరిస్థితి ఏమిటో అర్ధమవుతుంది. మద్యం దుకాణం నుంచి బెల్టుషాపులకు సరఫరా చేసే మందుకు ప్రతి క్వార్టర్‌కు 10 నుంచి 20 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు బెల్టు షాపులు నిర్వహకులు రూపాయలు అదనంగా వసూలు చేయటంతో ప్రతి బాటిల్‌కు 30 నుంచి 40 రూపాయలు మద్యం ప్రియులపై భారం పడుతుంది. ఇదంతా కళ్లకు కట్టినట్లు కనపడుతున్నా వాస్తవాలు తెలిసినా పట్టించుకోవాల్సిన అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారు. ఒక్కొక్క మద్యం దుకాణం పరిధిలో బెల్టుషాపుల ద్వారా మద్యం ప్రియుల నుంచి అ క్రమంగా లక్షల రూపాయలు ఆదాయాన్ని వైన్ షాపు యాజమాన్యం దోచుకుంటున్నారనేది వాస్తవం. మద్యం ప్రియులు ఎన్ని ఆరోపణలు చేసినా, అధికారులకు పిర్యాదులు చేసినా పలితం మాత్రం శూన్యం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహణను అడ్డుకుని తమ విధులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### వైభవంగా

# విజయదశమి వేడుకలు

మల్యాల,(ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో విజయదశమి వేడుకల్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్థానికులు తమ ఇండ్లలో పూజలు నిర్వహించగా తమ వాహనాలకు సైతం పూజలు నిర్వహించారు. ఉదయం వేళలో శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శ్రీ యోగా ఉగ్ర లక్ష్మి నరసింహస్వామి వార్ల ఉత్సవ మూర్తులతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లకిలపై ఆసీనులను చేశారు. అనంతరం దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా కమలాపూర్ రోడ్డు వైపు గల శమీ వృక్షం వద్దకు వెళ్లారు. శమీ వృక్షం కింద ఏర్పాటు చేసిన వేదికపై ముగ్గురు స్వాములను ఆసీనులను చేశారు. అనంతరం అర్చకులు మరోసారి స్వామివార్లకు పూజలు నిర్వహించగా వేలాదిమంది భక్తులు పూజల్లో పాల్గొన్నారు. పూజలు నిర్వహించిన అనంతరం తిరిగి ఊరేగింపుగా స్వామి వార్లను దేవాలయానికి తీసుకువచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి వెళ్లి మరోసారి స్వామి వార్లను దర్శించుకున్నారు. పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఉదయం నుండి రాత్రి వరకు పండుగ వేడుకల్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జగిత్యాల డిఎస్పీ వెంకటస్వామి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఈవో శ్రీనివాస్, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి ఊరేగింపు

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త :



కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా భారీ జనసందోహం అత్యంత వైభవంగా అమ్మవారు జంబిగద్దె వద్ద గత ఏడు సంవత్సరాలుగా సామాజిక బాధ్యతలో భాగంగా ఈ సంవత్సరం మహిషాసురున్ని డబ్బు, మందుకు అమ్ముడు పోవద్దని తెలిపే మహిషాసుర మర్దన చేసి ఊరేగింపుగా టవర్ సర్కిల్ మీదుగా మోతె తటకంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మాతలు, భవానీ దీక్ష స్వాములు, భక్తులు మంగళహారతులచే భక్త కీర్తనల మధ్య ఊరేగింపు సాగిందని కనకదుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ సుతారిపేట్‌కి చెందిన రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ ఎంఎ రావుఫ్ మరణించగా వారి కుటుంట సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. వెంట కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మామ, అమీన్ ఉల్ హాసన్, ప్యాక్స్ చైర్మన్ సాగర్‌రావు, మహమ్మద్ ఖాన్, మోయిన్, జమీల్, శాజీ ఫిరోజ్, అశ్ఫర్‌ఖాన్, మిసాక్‌అహ్మద్, మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



**దుగ్గొండి, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని చాపలబండ గ్రామంలో సోమవారం జరిగింది. బాదిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. చాపలబండ గ్రామానికి చెందిన యాదగిరి రాజ్‌కుమార్(38) దసరా పండుగను పురస్కరించుకొని ఇంట్లోకి సంబందించిన పనులు చేస్తూ ఇంటి సమీపంలో ఉన్న విద్యుత్ వైరు షాట్ సర్క్యూట్ కావడంతో రాజ్‌కుమార్‌కు విద్యుత్‌షాక్ తగిలి కుప్పకూలి పోయాడు. వెంటనే మృతుడి తల్లి ఉపేంద్ర తండ్రి మల్లయ్యలు వచ్చి విద్యుత్ షాక్ తగిలినట్లు గుర్తించి రాజ్‌కుమార్‌ను కాపాడే ప్రయత్నం చేశారు. కుప్పకూలిన రాజ్‌కుమార్‌ను వెంటనే ప్రథమ చికిత్స చేసి నర్సంపేట ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు మృతిచెందినట్లుగా గుర్తించారన్నారు. కుటుంబ సభ్యులు, స్థానిక పోలీసులకు విద్యుత్ షాక్ సర్క్యూట్ ద్వారా మృతిచెందినట్లు ఫిర్యాదు చేశారు. దుగ్గొండి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు. మృతుడికి భార్య కూతురు, కుమారుడు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారన్నారు. బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## పేకాట రాయుళ్ల అరెస్టు



**ఖానాపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
మండలంలోని మనుబోతులగడ్డ గ్రామ సమీపంలో గల పంట పొలాల్లోని చెట్ల వద్ద పేకాట ఆడుతున్న కొంత మంది యువకులను పోలీసులు అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ మాదవ్ పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో సూర ఆరోగ్యం, సూర రాజు, శివరాత్రి మోహన్, శివరాత్రి సురేష్ ఉన్నారు. వారి వద్ద నుంచి 6320 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి



**దుగ్గొండి, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని మల్లంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దసర పండుగ రోజున తన ఇంటి పరసరాలు శుభం చేసుకుంటున్న కొండపాక పార్వతమ్మ(50) ప్రమాద వశాత్తు విద్యుత్ వైరు తగిలి విద్యుద్ఘాతంతో మృతిచెందినట్లు వారు పేర్కొన్నారు. ఇందుకు విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని విద్యుత్ వైరును సరిగ్గా చుట్టకపోవడం ద్వారానే తన భార్య మృతి చెందినట్లు శ్రీనివాస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక



**నెక్కొండ, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వేమ రమేష్, వనం రాజు, వనం పెంటయ్య, బొంత సారయ్య, బొంత సదన్న, పల్లకొండ చిన్న సారంగం, సూర ఐలయ్య, నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మందుల కవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తాలు కూలి గొర్రెలు మృతి



**కొత్తగూడ, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
వడ్లబస్తాలు మీద కూలి గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని సాదిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామంలోని ఓ రైసుమిల్లు ఆవరణలో ఈ సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన జిట్టబోయిన రాజు గొర్రెలు రైసుమిల్లు వద్ద మేత మేస్తున్న క్రమంలో పక్కనే ఉన్న వడ్ల బస్తాల స్టాకు ఒక్కసారిగా కూలి గొర్రెల మందపై పడ్డాయని, వాటి కింద కూరుకుపోయిన 22 గొర్రెలు మృతి చెందాయని, మృతి చెందిన గొర్రెల విలువ రూ.3 లక్షల వరకు ఉంటుందని భాధితుడు రాజు తెలిపాడు.

## పలు పార్టీలు నుండి బిఆర్ఎస్‌లో చేరిక



**ఖానాపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
మండలంలోని అయోధ్యగనర్ గ్రామ కాంగ్రెస్, బాజాపాకు చెందిన 50 కుటుంబాలు నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వీరిని పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఖానాపురం మండల ఎంపిపి వేములపల్లి ప్రకాస్‌రావు, నియోజకవర్గ యూత్ కన్వీనర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి గుడిపూడి నాగేశ్వరరావు, అయోధ్యనగర్ సర్పంచ్ జర్పుల అశోక్, ఉపసర్పంచ్ గ్రామ పార్టీ అధ్యక్షులు కూస లింగమూర్తి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గోనె రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఖానాపురం పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ



**ఖానాపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
దసరా పండుగ వేడుకల్లో భాగంగా ఖానాపురం పోలీస్ స్టేషన్లో సోమవారం ఆయుధ పూజల నిర్వహించారు. విజయదశమి పర్వదిన్ని పురస్కరించుకొని ఎస్ఐ మాధవ్ ఆధ్వర్యంలో పూజ కొనసాగించారు. చెడుపై జరిగిన మంచి విజయానికి సూచికగా పోలీసులు దోషులను శిక్షించి శాంతిభద్రతలను అదుపులో ఉండాలని ఆకాంక్షిస్తూ పోలీసులు తమ యొక్క తుపాకులు ఇతర వస్తువుల సామాగ్రికి సంప్రదాయబద్దంగా పూజలు నిర్వహించారు.అనంతరం వారు జమ్మి తీసుకొని కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాధవ్, సిబ్బంది మహేందర్, సుమన్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత నిమజ్జన వేడుకలు



**చెన్నారావుపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
దుర్గామాత నిమజ్జన వేడుకలు మండలంలో మంగళవారం వైభవంగా జరిగాయి. మండల కేంద్రం చెన్నారావుపేట అలాగే అక్కల్‌చెడతో పాటు మరికొన్ని గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టింప చేశారు. తొమ్మిది రోజుల పాటు దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని రోజుకో రీతిలో అమ్మవారిని అలంకరించారు. చివరి రోజు దుర్గామాతను దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.

## విద్యుద్ఘాతంతో రైతు మృతి

### అనుమానాస్పద మృతిగా కేసు



**గూడూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
మండలంలోని దుబ్బగూడెం గ్రామానికి చెందిన అజ్మీరా రవి (35) తన పంట చేను వద్ద విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. వ్యవసాయబావి వద్ద పవర్ పంపు చార్జింగ్ పెడుతున్న క్రమంలో విద్యుద్ఘాతానికి గురై మృతి చెందినట్లు తండావాసులు చెపుతుండగా మృతుడి తల్లి హచలి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మృతురాలు కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ముగ్ధుంపురంలో కాచిగూడెం చెందిన పఠాన్‌చంద్‌బి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న యూత్ మండల కన్వీనర్ కంది కృష్ణ చైతన్యరెడ్డి జడ్పికోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య, సాంబయ్యలు, అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట ఉపసర్పంచ్ మేకల సదయ్య, గ్రామ పార్టీ అధన్యక్షులు సయ్యద్, బషీర్, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు నాంపల్లి మల్లయ్య, పటాన్‌పల్లి సయ్యద్, జాన్ జన్ను రవి, పటాన్, నాగులు, డబ్బేటా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా బతుకమ్మ సంబరాలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
గోవిందరావుపేట గ్రామంలో ఆదివారం కన్నులవగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూల పండుగతో శోభాయానంగా ఉంది. పూలతో అలంకరించిన బతుకమ్మ సంబరాలతో నిండుకుండగా హోరెత్తింది. బతుకమ్మ వేడుకల్లో ప్రతిరోజు ప్రత్యేకమే అయితే నేడు సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆదివారం మహిళలు అంతా కలిసి కట్టి గౌరమ్మ గద్దెలు అలంకరణ చేసి బతుకమ్మల చుట్టూ పెట్టి పాటలు పాడుతూ డ్యాన్సులు కోలాటాలతో సాంప్రదాయ బద్ధమైన బతుకమ్మ పండుగను మహిళలు పిల్లలు బతుకమ్మలతో వాగు దగ్గరకు చేరుకొని సాంప్రదాయ నృత్యాలతో బతుకమ్మ పాటలతో సంబరాలు



జరుపుకున్నారు. అదే విధంగా సామాజిక కార్యకర్త తుమ్మల రామకృష్ణ, గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకల్లో అందమైన బతుకమ్మలకు న్యాయ నిర్ణేతలు ప్రకటించి గ్రామానికి చెందిన. మొదటి బహుమతి పొందిన గొట్టాముక్కల కవితకు, తుమ్మల రామకృష్ణ అందజేశారు. రెండవ బహుమతి పొందిన గుండెబోయిన సంధ్యకు ఆకుల యుగంధర్-అనిత, మూడవ బహుమతి పొందిన వారికి కాలనీకి చెందిన కిషోర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పసర ఎస్ఐ ఎస్కె మస్తాన్ ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

**- ఆకట్టుకున్న మహిళల కోలాటాలు**

**చందుర్తి, ప్రభాతవార్త.**
దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గమాత శోభ యాత్రను మంగళవారం రాత్రి వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల కోలాటాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గామాతను డప్పుచప్పుళ్లు, డిజె సౌండ్, మహిళల కోలాటాల మధ్య శోభయాత్ర నిర్వహించి రాత్రి దుర్గామాతలను చెరువుల్లో నిమజ్జనం చేశారు. బండపల్లి గ్రామంలో యువ సేన యూత్, యువ చైనత్య యూత్ క్లబ్



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా దుర్గామాత చీరలకు వేలం పాటలు నిర్వహించారు. అలాగే చందుర్తి, తిమ్మాపూర్, మర్రిగడ్డ, లింగంపేట, మల్యాల, నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో కూడా దుర్గమాత నిమజ్జన కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.

# వ్యాపారులకు దసరా శుభాకాంక్షలు తెలిపిన రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
లక్ష్మీనగర్, కల్యాణ్ నగర్ ఏరియాలలో మంగళవారం సాయంత్రం వ్యాపారులను కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీర్వాదంతో రామగుండం నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వ్యాపారస్తుల వ్యాపారాలు మంచిగా జరిగి, వారి కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండాలని దుర్గామాతను వేడుకున్నారు. తనకు ఈ సారి రామగుండం నుంచి ఒక్క అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా వారిని కోరారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## జమ్మి పూజలలో పాల్గొన్న రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
వి జ య ం ద శ వి ం సందర్భంగా సోమవారం 11వ డివిజన్ భగత్ సిగ్ నగర్‌లో ఏర్పాటు చేసిన జమ్మీ పూజల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుడి కందుల రవి, కందనూరి రామస్వామి, బొమ్మ ప్రభాకర్ గౌడ్, తాత రాజేశం, గుండబోయిన సదానందం, దాసరి కొమురవ్వ, మద్దెల మల్లేష్, ముత్తునూరి కనకమ్మ తదితరులున్నారు.

## నేడు బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**ముత్తారం, ప్రభాతవార్త.**
నేడు ముత్తారం మండల కేంద్రంలోని వెంకట లక్ష్మిగార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్ హాజరవుతారని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, ఎంపిపి, జడ్పిటిసి, వైస్ ఎంపిపిలు, సింగల్ విండో చైర్మన్లు, రైతు బంధు సమితి అధ్యక్షులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, సింగల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మీరు చేసిన మేలు ప్రతీ ఒక్కరికి తెలియజేసి మీ గెలుపునకు కృషి చేస్తాం

**- నల్ల మనోహర్ రెడ్డితోనే మా ప్రయాణం**

**- గౌరెడ్డిపేట ఎస్సీ కాలనీ ప్రజలు**



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
పెద్దపల్లి నియోజక వర్గంలోని గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ ప్రజలు స్వచ్ఛందంగా పెద్దపల్లి యువ నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డితోనే తమ ప్రయాణమని గౌరెడ్డిపేట ఎస్సీ కాలనీ ప్రజలు, గ్రామస్తులు గ్రామానికి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో మీరు బరిలో ఉండాలని, మీరు ఏ పార్టీ నుంచి పోటీ చేసిన మేము మీతో నడుస్తామని, మా గ్రామం నుంచి మీకు పూర్తి మద్దతు తెలిపేందుకు కాలనీ ప్రజలతోపాటు గ్రామ ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని, మీరు చేసిన సేవ ప్రతీ ఒక్కరికి తెలియజేసి మీ గెలుపునకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు.

## వింటర్ స్వెటర్స్ దుకాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలో ఏర్పాటు చేసిన వింటర్ స్వెటర స దుకాణాలను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి వ్యాపారాలు చేసుకునే వారికి ఈ ప్రాంత ప్రజలందరూ అండగా ఉంటామని అన్నారు. నాణ్యమైన స్వెటర్లు సరైన ధరలకు ఇక్కడ అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తానిపర్తి గోపాల్ రావు, మాదాసు రామ్మూర్తి, దొమ్మేటి వాసు, దయానంద్ గాంధీ తదితరులున్నారు.

## జమ్మి పూజలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
రామగుండం కార్పొరేషన్ 3వ డివిజన్ మేడిపల్లి గ్రామంలో జమ్మి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆ డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ శారద దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం జమ్మి ఆకును పంచుకుంటూ విజయ దశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఎలిగేడు వైస్ ఎంపీపీ టిఆర్ఎస్‌కు రాజీనామా

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఎలిగేడు మండల ప్రజాపరిషత్ వైస్ ఎంపీపీ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుర్రవీరస్వామిగౌడ్ టిఆర్ఎస్ పార్టీ తన క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13 సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీకి ఎన్నో సేవలు అందించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న బుర్ర రాజనామను ప్రకటించి తన రాజీనామా లేఖను పార్టీ జిల్లా అధ్యక్షుడు పుట్ట మధుకు మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డికి పంపిస్తున్నట్లు తెలిపారు.

# హన్మకొండ వార్త

## అశోక విజయదశమే అసలేన పండుగ




ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
మానవీయ విలువలకు ప్రతిరూపం, ప్రపంచానికి శాంతిభోదించిన బౌద్ధధర్మాన్ని అశోకుడు స్వీకరించిన దశమి రోజు నిజమైన విజయదశమిని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, భారతీయ బౌద్ధమహాసభ కేంద్ర కమిటీ సభ్యులు మిద్దెపాక ఎల్లయ్య అన్నారు. అశోక విజయదశమి పురస్కరించురకొని సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ బుద్ధుని విగ్రహం వదనఆద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన అశోక్ విజయదశమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర మన్వయకర్త సాయిని నరేందర్ మాట్లాడుతూ అశోకవిజయదశమిని కనుమరుగు చేయడం కోసమే దేశంలో బ్రాహ్మణీయ సనాతన వర్గాలు దసరానరు ముందుకు తీసుకొచ్చి పరస్పర విరుద్ధమైన రావణాసుర వధ పాండవులకు సంబంధించిన ఆయుధ పూజ దుర్గమ్మ, మైసాసుర మర్ధిని సందర్భంగా జరుపుతూ ప్రజలు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. విజయదశమి సందర్భంగా అశోకుడు స్వీకరించిన మానవీయ విలువల బౌద్ధ ధర్మాన్ని ప్రతి ఒక్కరు స్వీకరించిన మానవీయ విలువల బౌద్ధ ధర్మాన్ని ప్రతి ఒక్కరు స్వీకరించి ప్రపంచ శాంతికి ముందువరుసలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, ప్రధాన కార్యదర్శి బందెల అరుణ్‌కుమార్, హనుమకొండ జిల్లా ఆర్గనైజింగ్, కార్యదర్శి చిట్యాల బాబు, సలహాదారులు ఇమ్మడి కొమురయ్య, ఎస్సీ ఎస్టీ ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డివిజనల్ నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:
కాంగ్రెస్ పార్టీ గార్యంటీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 47 డివిజన్ సుమారు 300 మంది నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాజీపేట 47వ డివజిన్ కాజీపేటకు బాపూజీనగర్ పాపడాలపల్లి నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 300 మంది బింగి శివ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి వారికి ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని వారి కల్లిబొల్లి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాభోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ అజగర్, టి, మధు, ఇప్ప శ్రీకాంత్, కే. సమన్మయ్య, బొబ్బిలి నాగరాజు, ఎం.బాలకృష్ణ, రంగు సుధీర్, జె.నికుంజన్, డివిజన్ అధ్యక్షుడు పోగుల సంతోష్, రాంకీగౌడ్, బి.పూర్ణచందర్, జక్కుల నవీన్‌యాదవ్, కడియం కార్తిక్, బి.సాయినాథ్, టి.శంకర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన దసరా సంబురాలు

- ఘనంగా విజయదశమి వేడుకలు
- షమీ వృక్షానికి పూజలు నిర్వహించిన భక్తజనం



పరకాల- ప్రభాతవార్త
శమీ శమతి పాప శమే శత్రు వినాశనం అంటూ విజయదశమి పర్వదినాన్ని షమీ వృక్షానికి భక్తజనం పూజలు నిర్వహించారు. విజయదశమి పండుగ సందర్భంగా పరమ పవిత్రమైన షమీ వృక్షాన్ని పూజించడం వల్ల సకల శుభాలు, అష్టఐశ్వర్యాలు, చేపట్టిన పనులు అననుకూలించాలని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. అనాధిగా వస్తున్న ఆచారాన్ని, సంప్రదాయాలను పాటిస్తూ వేడుకగా విజయదశమి సంబరాలను జరుపుకున్నారు. సోమవారం విజయదశమి పండుగను ఆనందోత్సవాలతో ప్రజలు జరుపుకున్నారు. దసరా పండుగ పురస్కరించుకొని ప్రజలు కొత్త దుస్తులను ధరించి ఆలయాలకు వెళ్లి స్వామిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. షమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వేడుకున్నారు. ఆల యాలు భక్తులతో కిటకిటలాడాయి. షమీ వృక్షానికి పూజలు నిర్వహించి ఒకరికొకరు బంగారాన్ని ఇచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అలాయ్ బలాయ్ చేసుకు న్నారు. దసరా పండుగను పురస్కరించుకొని ఆశీస్సులు అందుకున్నారు. పరకాల పట్టణంలో వివిధ ప్రాంతాలు దసరా వేడుకలు ఉత్సాహాలతో కళకళలాడాయి. ప్రత్యేకంగా పట్టణంలోని పశువుల సంత మైదానంలో రావణ దహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను చూడడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. పట్టణంలోని కుంకుమేశ్వర ఆలయం వద్ద ప్రత్యేకంగా షమీ వత్రృక్షాలను ఏర్పాటు చేసి పురోహితులు పూజలు నిర్వహించారు. దసరా పండుగ పురస్కరించుకొని ఆశిస్సులు అందుకున్నారు. పరకాల పట్టణంలోని వివిధ ప్రాంతాలు దసరా వేడుకలు ఉత్సాహాలతో కళకళలాడాయి. ప్రత్యేకంగా పట్టణంలోని పశువుల సంత మైదానంలో రావణ దహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకను చూడడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. దీంతో వాహనాలను పెద్ద సంఖ్యలో కొనుగోలు చేశారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా వాహన పూజలు నిర్వహించారు. వివిధ వృత్తుల వారు కార్మికులు, పనిముట్లకు, ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనం దసరా సంబరాల్లో మునిగితేలారు.

# బిఆర్ఎస్ శిష్య బృందానికి ఏటీఎం కాళేశ్వరం ప్రాజెక్టు



**పర్వతగిరి, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ శిష్య బృంధానికి ఏటిఎంగా కాళేశ్వరం ప్రాజెక్టు అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన ఒకే ఒక ప్రాజెక్టుగా జెప్పుకుంటున్న ఈ ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు తప్ప మన రాష్ట్రానికి ఈ ముఖ్యమంత్రి చేసిన పనిని ఉన్నదంటే అది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రికి వారి శిష్య బృందానికి ఏటిఎంలో మార్చుకున్న కాలుష్య ప్రాజెక్టు ఇందులో అవినీతి ఎంత జరిగిందని కాలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు అర్ధం అవుతుంద న్నారు. నేను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. సంవత్సరాల క్రితం కట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులు ఎట్లా ఉన్నాయి. ఈ ప్రభుత్వం కఠిన ప్రాజెక్టు ఎట్లా ఉన్నాయో తెలంగాణ ప్రజలు మేధావులు ఉద్యమకారులు పూర్వ ప్రముఖులు చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు మాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రానికి కమీషన్ అంటారు. ఒకసారి ఉమ్మడి రాష్ట్రంలో తిరిగి చూడండి మీకు కనబడుతు న్నాయి. ఆనాడే కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలో కఠిన శ్రీరాంసాగర్ పోచంపాడు ఎస్ఆర్ఎస్పీ కెనాళ్లు కనబడు తాయని మీదకు గ్రామాలకు వెళ్లే ఇందిరామ్మ ఇళ్ల ఆనాడు కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన వాటర్ ట్యాంకులు తారు రోడ్డు ఇందిరమ్మ బావులు ఇందిరమ్మ పొలాలు, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఆనాడు ఇందిరా గాంధీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.

# ఎమ్మెల్యే సాక్షిగా హిందు ధర్మానాకి అవమానం

- విజయదశమికి జమ్మికి బదులు వేరే చెట్టుకు పూజలు
- బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి



**పరకాల, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
పరకాల ఎమ్మెల్యే సాక్షిగా హిందు ధర్మానికి అవమానం జరిగింది. సనాతన కాలం నుండి విజయదశమికి జమ్మి చెట్టుకు పూజలు చేయడడం ఆనవాయితీగా వస్తుందని పరకాల కుంకుమేశ్వర ఆలయంలో జమ్మికి బదులు వేరే చెట్టుకు పూజలు చేయడం సనాతన ధర్మాన్ని బ్రష్టు పట్టిస్తున్నారంటూ ఆలయ కమిటీపై బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కూడా గమనించకుండా పూజలు చేయడం పలువురి విమర్శలకు తావిస్తోందన్నారు. ఎమ్మెల్యే సాక్షిగా హిందు ధర్మానికి అవమానం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సాక్షిగా బ్రష్టు పట్టించిన వైనం కుంకుమేశ్వర ఆలయ కమిటీ, మున్సిపల్ పాలకవర్గం, జమ్మిచెట్టు పూజలో ప్రత్యేక అతిథులుగా కూర్చున్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధరారెడ్డి కూడా చెట్టును గమనించకుండా పూజలు చేయడం విడ్డూరమన్నారు. సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా దేశ విదేశాల్లో మన సంస్కృతిని అగౌరవపరిచే విధి విధనాలు కనపడుతున్నాయని అన్నారు. పరకాల కుంకుమేశ్వరాలయంలో జమ్మి చెట్టుకు బదులు వేరే చెట్టుకు పూజలు చేయడం పరకాల ప్రజలు బాపడుతున్నారని దానికి కారణమైన ఆలయ కమిటీ, మున్సిపాలిటి పాలకవర్గం వెంటనే రాజీనామా చేసి పరకాల ప్రజలకు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్‌కుమార్‌ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు పాలకుర్తి తిరుపతి, మైనార్టీ పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఖాసీం, సీనియర్ నాయకులు పట్ట వీరస్వామి, కొడెపాక సాయి, కానుగుల గోపినాథ్, కుక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ చెంతకు దుర్గమ్మ

-నిమజ్జనానికి తరళివెళ్లిన దుర్గామాత విగ్రహాలు

-భక్తి శ్రద్దలతో శోభయాత్ర



పరకాల- ప్రభాతవార్త
దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు అమ్మవారి విగ్రహాల నిమజ్జనానికి తరళించారు. ఘనంగా దేవినవరాత్రి ఉత్సవాలు ప్రారంభమై విజయదశమితో ముగిసాయి. మంగళవారం అంగరంగ వైభవంగా దుర్గామాత పూజల ందుకుంది. ఈ సంవ త్సరం నవరాత్రి ఉత్సవాలు భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. మంగళ వారం నిమజ్జనానికి తరళివెళ్లిన అమ్మవారి విగ్రహాలను భక్తి శ్రద్దలతో సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి తరళించారు. వివిధ రూపాల్లో అమ్మవారికి కట్టిన చీరలను, చేతిలో పెట్టిన లడ్డూలను వేలం వేశారు. దుర్గామాత రోజుకో రూపంలో భక్తుల పూజలనుందుకుంది. కుంకు మార్చనలు, గోపూజలు, అక్షరభ్యాసాలు, హో మాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంవత్సరం దేవిమాత మండలి నిర్వా హకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వ హించారు. రకరకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించుకున్నారు. దేవిమాత శోభయాత్ర జరిగిన దారి పొడవున భక్తులు మంగళ హారతులతో శోభయాత్రలో పాల్గొన్నారు. కాషాయ జండాలను పట్టుకొని ర్యాలీగా అమ్మవారి శోభయాత్రలో పాల్గొన్నారు.

# పేదలకు ప్రభుత్వ భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదే

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వాలు
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి, నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి
- పెద్దారపు రమేష్

**నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2018 సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయకుండా, ప్రజలను మభ్యపెట్టే పథకాలను వారి ఎన్నికల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్త పథకాల పేరిట ప్రజలను మోసానికి గురి చేస్తున్నారని కొట్లాదది రూపాయల ప్రజాధనాన్ని, ప్రకృతి సంపదను, దుర్వినియోగపరుస్తున్నారని, తద్వారా సమాజంలో ప్రజా సంక్షేమానికి బదులుగా, ప్రజా సంక్షోభం ఏర్పడి అటు దేశం- ఇటు తెలంగాణ రాష్ట్ర లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని, ముమ్మాటికి ఇది ప్రజాస్వామ్యాన్ని, ఖూనీ చేయడమే అవుతుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యు) ఖానాపురం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కలకోట్ల యాదగిరి అధ్యక్షతన అశోక్‌నగర్ గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో నీతిగా నిజాయితీగా పాలన కొనసాగించి భూములు పంచి అభివృద్ధికి బాలు వేసింది ఎర్రజెండా మాత్రమేనని కష్టజీవుల పక్షాన నర్సంపేట నియోజకవర్గ ప్రజల కోసం ఓంకార్ త్యాగం ఎనలేదని ఆ దిశలో ముందుకు సాగుదామని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో రాభోయే ఎన్నికల్లో పెను మార్పులు సంభవించనున్నాయని, దేశంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత సంక్షభ స్థితికి నెట్టి వేయబడుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని, పార్టీ శ్రేణులను, ప్రజలను చైతన్య పరుస్తూ, పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి



చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాభోయే ఎన్నికల్లో నర్సంపేట పార్టీ పూర్వ వైభవానికి ప్రణాళికను రూపొందించుకొని ముందుకు పోవాలసిన అవసరం ఉందని, అందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు సింగతి మల్లికార్జున్, డివిజన్ మండల నాయకులు, బుడిమె సురేందర్, గొర్రె సామ్యేల్,యశోద, సుధాకర్, కొమురయ్య, కొటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.




## నర్సంపేటలో ఘనంగా రావణసుర వధ

**నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



దసరా ఉత్సవానలు పురస్కరించుకొని సోమవారం పట్టణంలో మున్సిపల్ శాఖా ఆధ్వర్యంలో ఘనంగా రావణాసుర వద కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు ప్రజల ఆచార వ్యవహారాలకు అతనుగుణంగా ప్రతి సంవత్సరం పట్టణంలోని శ్రీరామాంజనేయ దేవాలయంలో జమ్మిపూజ నిర్వహించిన అనంతరం అంగడి మేదానంలో పది తలలతో ఏర్పాటు చేసిన రావణాసురున్ని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, కమీషనర్ వెంకటస్వామి, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
మండలంలోని రాజుపేట గ్రామంలో 30 కుటుంబాలు, గార్లగడ్డతండా నుండి 30 కుటుంబాలు, చింతగడ్డతండా నుంచి 30 కుటుంబాలు, ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దొంతివ మాధవరెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పాదర్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు అండదండగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. డిసెంబర్ 3న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు పోడు లవాని భూములకు హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకునే బాధ్యత తమదే అన్నారు. నవంబర్ 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ యొక్క అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి



ఆదుకోవాలన్నారు. ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు మహాలక్ష్మి పథకం మహిళలకు ప్రతీ నెల 2500, కేవలం 500లకే వంట గ్యాస్‌సిలిండర్, ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ఏడాదికి 15 వేలు, 12వేలు వ్యవసాయ కూలీలకు, వరి పంటలకు క్వింటాల్‌కు 500, గృహజ్యోతి పథకం ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, యువ వికాసం విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత వృద్ధులు, వితంతువులకు వికలాంగులకు బీడీ కార్మికులకు ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికులకు, నేత కార్టీకులు ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ. 4000 పింఛన్, పేదలకు పదిలక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీభీమా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ పథకాలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మంద రమేష్, తండా శ్రీధర్, నూనె నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**నల్లబెల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
ప్రతి విద్యార్థి చదువులతో పాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి అన్నారు. మంగళవారం బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సౌజన్యంతో నల్లబెల్లి మండలంలోని మూడుచెక్కలపల్లిలో బిఆర్ఎస్ యువజన సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి మేడపల్లి, రెండవబహుమతి బుచ్చిరెడ్డిపల్లి, మూడవ బహుమతి మూడుచెక్కలపల్లి క్రీడా జట్టుల సభ్యులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాభోయే ఎన్నికల్లో మన పెద్ది సుదర్శన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అందుకు యువత అధిక సంఖ్యలో పాల్గొని పెద్ది గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఎంపిపి ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీ, ఎంపిపి గండె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొటిలింగాచారి, బుచ్చిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వెంకన్న మాజీ ఎంపిటిసి నూటెంకి సూరన్న, విడియాల ప్రభాకర్, ఎంపిటిసి దేవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీలాల్, సురేష్, హుస్సేన్, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**చెన్నారావుపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
మండలంలోని పలు గ్రామాల్లో వివిధ పార్టీల నుండి కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. తోపన్‌గడ్డతండా నుండి 30 కుటుంబాలు, బిఆర్ఎస్‌కి రాజీనామా చేసి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలునాయక్, క్లస్టర్ బాధ్యులు, సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, ఉపసర్పంచ్ లక్ష్మణస్వామినాయక్, బూత్ అధ్యక్షులు సూర్యనాయక్, జయరామ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే దొంతి పార్టీలో చేరారు. వారిలో టిడిపి మాజీ ఎంపిటిసి బానోతు బాంసింగ్, ఐదవ వార్డు సభ్యులు బానోతు రంగమ్మతో పాటు యంగ్ యూత్ సభ్యులు ఉన్నారు. అలాగే మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గుజ్జుల బక్కయ్య, పసునూరి రాజులు, బిఆర్ఎస్‌కిలోకి రాజీనామా చేసి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కల్లెపు రాజశేఖర్, మాజీ ఎంపిటిసి ఆవుల రాములు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాగా మండలంలోని ఎల్లాయిగూడెం మాధవనగర్, నెంబర్ 2 కాలనీకి చెందిన బిఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, బిఆర్ఎస్‌లోకి రాజీనామా చేసి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో జల్లె బాలకృష్ణ, సాంబరాజు, విష్ణు, దిలీపఫ్‌తో పాటు మరికొంత మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాపర్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన దొంతి మాధవరెడ్డి

**దుగ్గొండి, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన రజినికాంత్ మంగళవారం మృతిచెందారు. మృతుని ప్రార్థివ దేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బోంపెల్లి దేవేందర్‌రావు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, బానోతు లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాస్, రాజు, బొమ్మినేని భరత్‌రెడ్డి, ప్రవీన్, మాదాసి సాంబయ్యయ్య, మొగిళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకందేలా చేయాలి

**దుగ్గొండి, అక్టోబర్ 24, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేయాలని నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని ముదునూరు, బక్కాజిపల్లి, బొబ్బిరోనిపల్లి గ్రామాల్లో మంగళవారం యూత్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను



కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. నియోజకవర్గ ప్రజలు పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి ఆధరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, సింగనబోయిన భాగ్యలక్ష్మిలింగన్న, రేవూరి సురేందర్‌రెడ్డి, ఎంపిటిసి బండి జగన్నాథం, కొంగర అరుణరవి, నాయకులు కొనకటి స్వామి, అజయ్‌కుమార్, కలిపాక చంద్రమౌళి, దినేష్, శ్రీకాంత్, తిరుమల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కోట్ల నిధులు.. కొళ్ళగొట్టిన పనులు

-మేడారం హరిత హోటల్ పనులన్నికూలిపోయే

-పనులన్ని నాసిరకంగా చేయడమే కారణం

-సౌకర్యాలు లేకపోవడంతో పర్యటకుల అవస్థలు

-చేతులెత్తేసిన అధికారులు, పట్టించుకోని కాంట్రాక్టర్

-జంపన్నవాగు ఉప్పొంగిన వరదకు కూలిన హరిత



**మేడారం, ప్రభాతవార్త :**
కోట్లాది రూపాయలతో చేపట్టిన పనులు నాణ్యత లేక కూలిపోతున్నాయి. ఇందుకు మేడారంలోని హరితహోటల్ పనులు అని చెప్పవచ్చు. రూ.4.5కోట్లతో ఈ పనులను చేపట్టారు. అధికారుల పర్సంటేజీలు పనుల నాసిరకానికి నిదర్శనంగా నిలిచాయి. పర్యాటకుల సౌకర్యం కోసం అప్పటి కలెక్టర్ కాంట్రాక్టర్‌లతో కట్టించిన హరిత హోటల్ పనులన్ని కుప్పకూలిపోయాయి. ఈ ఏడారి జూలై, ఆగష్టులో కురిసిన కుండపోత వర్షాలకు జంపన్నవాగు ఉప్పొంగి వరద ప్రవాహం దేవతల గద్దెల వద్దకు చేరింది. వరదంతా తగ్గిన తరువాత మేడారం జాతర పరిసరాల్లోని హోటళ్ళు, ఐటిడిఎ గెస్ట్‌హౌస్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం పనులన్ని కూలిపోయాయి. వరద తగ్గిన తరువాత గ్రామస్తులు పరిశీలించగా సామాగ్రి కూలి ఉంది. అంతా బురదమయంతో హోటల్‌లోని బెడ్స్, దర్వాజలు, కిటికీలు, పగిలి సామాగ్రి అంతా పాడైయ్యాయి.

**-మరమ్మత్తు పనులపై పట్టింపేది..?**
హోటల్‌లోని పాడైపోయిన పనులపై పట్టింపేదని, జాతరను సందర్శిస్తున్న పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. హరితహోటల్‌లో కూలిన పనులన్ని ఒక దగ్గర పెట్టారు. వాటి స్థానంలో కొత్త సామాగ్రిని ఇంకా పెట్టలేదు. ప్రభుత్వం ఇలాంటి హోటళ్ళన్ని ఏనాడో ప్రైవేటు పరం చేసి లీజ్‌కు ఇచ్చింది. వీటి మెంటినెన్స్ కట్ బాగా వస్తుందని, అధికారులు ప్రభుత్వం తీసుకుని వెళ్ళారు. తమ చేతులకు మట్టి అంటకుండా డబ్బు సంపాదించాలనే ఉపాయంతో పథకం వేసిన అధికారగణం గాలి వార్తను చెప్పడంతో ప్రైవేటు వ్యక్తులకు లీజ్‌కు ఇచ్చింది. వరద తాకిడికి పోయిన సామాగ్రిని మరమ్మత్తులు చేపట్టాలంటే లక్షలాది రూపాయల పెట్టుబడి పెట్టాలి. ఎంత తమకు శ్రమతో కూడిన పనులని అధికారులు వదిలివేశారు. పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారు.

**-పర్యాటకులకు అవస్థలు**
ఏజెన్సీ ప్రాంతానికి పలు దేశాల పర్యాటకులు వస్తుంటారు. లక్నవరం, రామప్ప, మేడారం, భోగతజలపాతం, దామెరవాయిలోని రాకాసి గుహలను సందర్శిస్తుంటారు. అటవి అందాలు, పురాతన కట్టడాలను తిలకించి ఆనందపడుతుంటారు. ఇదే క్రమంలో మేడారంలోని దేవతలను దర్శించుకుని పూజలు చేస్తారు. దేవతలకు దర్శనం అనంతరం మూడు రోజుల పాటు ఇక్కడ ఉండేందుకు హరితహోటల్‌ను అద్దెకు తీసుకుంటారు. జంపన్నవాగు వరద వల్ల హరితహోటల్ కూలిపోవడంతో పర్యాటకులకు సౌకర్యం లేకుండా పోయింది. ప్రస్తుతం వస్తున్న పర్యాటకులు చెట్లకిందనే విడిది చేసి తాడ్వాయి చేరుకుని హరితహోటల్‌లో బస చేస్తున్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

కేసిఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం

కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటా

బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించాలి

బిఆర్ఎస్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవంలో

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు

**ములుగు, అక్టోబర్ 24, ప్రభాతవార్త :**
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపొంది మ్యాజిక్ ఫిగర్ దాటి, మూడవసారి కేసిఆర్ ముఖ్యమ ంత్రి అయి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి రోడ్డుకు నిర్మించిన బిఆర్ఎస్ జిల్లా కార్యాలయం పూర్తికాగా ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, ఆర్ అండ్ బి అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌లు పాల్గొనగా లక్ష్మణ్ బాబు మొదట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఆయన నాగజ్యోతికి శాలువాతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ప్రతి నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన వారికి అండగా ఉంటానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ అవసరమన, క్రమశిక్షణ తప్పితే వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపంచుకొని సిఎం కేసిఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని ఆయన తెలిపారు. బడే నాగజ్యోతి గెలుపుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, కేసిఆర్ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని ఆయన కోరారు. తాను ఏ వర్గానికో, వ్యక్తుల కోసమే పనిచేయడంలేదని, ప్రతి ఒక్కరు తన వారేనని తెలిపారు. ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే మనందరి లక్ష్యమని లక్ష్మణ్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు, వెంకటాపూర్, గోవిందారావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, కొత్తగూడెం, గంగారం మండలాల అధ్యక్షులు బాదం ప్రవీణ్, లింగాల రమణా రెడ్డి, సాయిబాబు, మల్లయ్య, గడదాసు సునీల్, కుడుముల లక్ష్మీనారాయణ, సమ్మయ్య, కొమ్మనబోయిన వేణు, సూరయ్య, ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, సీనియర్ నాయకులు మసరగాని వినయ్ కుమార్, రమేష్ రెడ్డి, ములుగు ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా దసరా వేడుకలు



విజయానికి చిహ్నం విజయ దశమి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో దసరా వేడుకలు సోమ వారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రామాలయం నుండి దసరా ఉత్సవ కమటీ ఆధ్వర్యంలో భక్తులు డప్పు చప్పుతో ఊరేగింపుగా బయలుదేరి జంపన్న వాగు సమీపంలో ఏర్పాటు చేసిన సెమి పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్య క్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఉత్సవ కమిటీ సభ్యులతో అర్చకులు రాధాకృష్ణశర్మ, సుదర్శన స్వామి, రాజ్ కుమార్, మణిశర్మలు సెమి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం సెమి పూజ చేసిన జెమ్మి ఆకులను బంగారంగా భావించి భక్తులు స్వీకరించి అలాయిబలాయి తీసుకొని పెద్దల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ దాతలను ఘనంగా సన్మానించారు. అనంతరం రావణాసురవద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ స ందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ విజయానికి చిహ్నం విజయ దశమి అని అన్నారు. విజయ దశమి స్పూర్తితో ముందుకు సాగాలన్నారు. నిత్య విజయాలు కలిగేలా దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలం దరిపై



ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్ర ముంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఇర్సవడ్ల వెంకన్న, నూనకా ప్రభాకర్, రఘు, మల్లారెడ్డి, రాంనర్సయ్య,కాకులమర్రి ప్రధీప్‌రావు, వెంక టేశ్, గండేపల్లి నర్సయ్య, ఎంపిటీసీ కుమ్మరి స్వప్న, చంద్రబాబు, ఆలవాల శ్రీనివాస్, సప్పిడి రాము, గంజి రమేష్, భవానీ మాలాధారణ స్వాములు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొ న్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘనలు జరగకుండా సీఐ రాజు, ఎస్ఐ కృష్ణ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# ఘనంగా శమీ పూజ రావణాసురవద ఉత్సవాలు

-పసర రామాయల కమిటీ ఆధ్వర్యంలో దసరా వేడుకలు

-రామాలయ కమిటీ చైర్మన్ ముద్దబోయిన రాము

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
మండలంలోని సోమవారం దసరా వేడుకలు శమీపూజ, రావణాసుని వద ప్రజల సమక్షంలో అన్ని గ్రామాలలో కన్నుల పండువగా జరుపుకున్నారు. పసర గ్రామంలో రామాలయ కమిటీ చైర్మన్ ముద్దబోయిన రాము, దసరా ఉత్సవ కమిటీ చైర్మన్‌లు బుర్ర సురేందర్ గౌడ్, పులగుజు వెంకన్న, బద్దంలింగారెడ్డిలు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, ఉదయమే 10గంటల సమయంలో జమ్మిని ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం రామాలయంలో దసరా పండుగ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు వేద పండితులు డింగిరి రంగాచార్యులు, హరీష్, అబిజిత్, సునీల్‌లు



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డింగిరి రంగాచార్యులు మాట్లాడుతూ..విజయదశమి సందర్భంగా తొమ్మిది రోజులపాటు దుర్గాదేవిని పూజించి పూజా కార్యక్రమాలను చివరి రోజున ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దసరా రోజు, రావణ దహనంతో పాటు చేయవలసిన కార్యక్రమంలో మరొకటి పాలపిట్ట దర్శనం దసరా రోజున పాలపిట్టను చూస్తే చాలా మంచిదని, శుభాలు, విజయాలు, కలుగుతాయని అన్నారు. అనంతరం దసరా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ..దసరా పండుగ పురస్కరంచుకొని, రావణాసుని వద 28



సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని అన్నారు. రావణాసుర వధకు వేలాది మంది ప్రజలు తరలి రావడంతో ప్రజల మధ్యలో కోలాటాలు, డీజేలతో దారి వెంట నృత్యాలు చేస్తూ, బానసంచా కాలుస్తూ, డీజేలతో నృత్యాలు చేసుకుంటూ ఉత్సాహంగా వేలాదిమంది ప్రజలు రావణాసుర వద కార్యక్రమానికి హాజరై దసరా పండుగను ఆనందోత్సవాలతో జరుపుకొని దసరా సంబరాలు చేసుకున్నారు. ఆ కార్యక్రమంలో రామాలయ ఉత్సవకమిటీ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, సంసోత్ రాజు నాయక్, ఏ కుల ధనుంజయ, బుర్ర వేణు గౌడ్, బచ్చు శ్రీనివాస్ గౌడ్, జాడి వెంకట్, దేపాక కృష్ణ, ధోనీకల మల్లికార్జున గౌడ్, మండల పరుషోత్తం, మడిపల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన దసరా సంబురాలు

### బొడ్రాయిల వద్ద యాటపోతుల బలి కనువిందు చేసిన రావణాసుర వధ వేడుక

*గూడూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త*

మండలంలో సోమవారం దసరా సంబురాలను ప్రజలు సరదాగా జరుపుకున్నారు. గ్రామాలలో పండుగ సాంప్రదాయాల్లో ఎక్కడ తేడా రాకుండా వేడుకల తంతు నిర్వహించారు. బొడ్రాయిల వద్ద కొన్ని గ్రామాల్లో యాటపోతులను బలిచ్చి గ్రామ దేవతలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేసారు. విజయదశమిని పురస్కరించుకొని గూడూ రుతో పాటు మండలంలోని మరి కొన్ని



గ్రామాల్లో నిర్వహించిన రావణాసుర వధ కార్యక్రమం కనువిందు చేసింది. వినోదాత్మకంగా నిర్వహించిన ఈ వేడుకను తిలకించేందుకు ప్రజలు పెద్దెత్తున తరలివచ్చారు. దసరా పండుగ సందర్భంగా గూడూరులో ఆరోజు సాయంత్రం బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించారు. ఆన వాయితీ ప్రకారం లక్ష్మీనారాయణస్వామి ఆలయం



నుండి స్వామివారి అశ్వవాహన సేవను నిర్వహించారు. స్వామి వారిని ఊరేగింపుగా దసరా వేడుక నిర్వహించే అంగడి మైదానానికి తరలించి అక్కడ శమి పూజ నిర్వహించగా జమ్మి ఆకు కోసం భక్తులు పోటీ పడ్డారు. అనంతరం అదే రాత్రి అంగడి మైదానంలో హిందూ ఉత్సవ సమితి, గ్రామపంచాయతీల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన రావణ సంహార వేడుక మూడు గంటల పాటు ప్రజలను ఆకట్టుకుంది. మిరిమిట్లు గొలిపే బాణాసంచా పేలుళ్ల మధ్య రావణాసురుడి భారీ కటౌట్‌ను భక్తుల కేరింతల మధ్య దగ్ధం చేసారు. తెలంగాణా సాంస్కృతిక సారధి కళాకారుడు మేర్గు రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో తన బృందంతో నిర్వహించిన కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, శివాలయ ఛైర్మన్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ శివరాత్రి సం పత్, డాక్టర్ సీతామహాలక్ష్మి, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్ నాయక్, ఎంపిటిసి సభ్యులు కత్తి స్వామి, నూకల రాధిక, వైస్ ఎంపిపి ఆరె వీరయ్య, వంచా యతి పాలకవర్గ సభ్యులు, ఉత్సవ నిర్వహణ కమిటి ప్రతి నిధులు బీరం శ్రీపాల్‌రెడ్డి, మేర్గు మల్లేష్, గాదె సాగర్, పెసరి శివ తదితరులు పాల్గొనగా, వేడుకల నిర్వహణకు ఆర్థికసా యమం దించిన వారిని ఈ సందర్భంగా సన్మానించారు. కళా ప్రదర్శన ఇచ్చిన కళా కారులకు మెమెంటోలు అందజేసి సత్క రించారు. ఇదిలా ఉండగా మండలం లోని అయోధ్యా పురం, గాజులగట్టు, వెంగంపేట, సీతానాగారం తదితర గ్రామాల్లో కూడా రావణ సంహార వేడుకలను ఘనంగా నిర్వ హించగా అన్ని గ్రామాల్లో బొడ్రాయిల వద్ద సనాతన సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వ హించి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు.



# బిఆర్‌ఎస్‌కు భారీ షాక్

### కాంగ్రెస్‌లో చేరిన ఐదుగురు కౌన్సిలర్‌లు రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిక

*భూపాలపల్లి, అక్టోబర్24, ప్రభాతవార్త*

అధికార బిఆర్‌ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని బిఆర్‌ఎస్‌కు చెందిన ఐదుగురు కౌన్సిలర్‌లు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బిఆర్‌ఎస్ పార్టీకి భూపాలపల్లి పట్టణంలో పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లయింది. భూపాలపల్లి మున్సిపాలిటికి చెందిన బిఆర్‌ఎస్ కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, చల్ల రేణుక,



చల్లూరి మమత, కుర్సిళ్ల రజిత, తొట్ల సంపత్‌లతో పాటు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సీనియర్ నాయకులు మండ సంపత్‌లు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు, నాయకులు గాజర్ల అశోక్, చల్లూరి సమ్మయ్య, బుర్ర కొంరయ్య తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గత కొంత కాలంగా మున్సిపాలిటి పరిధిలోని కొంత మంది కౌన్సిలర్‌లు బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రచారం జరిగింది. ఈ విషయం సోషల్ మీడియాతో పాటు పలు పత్రికల్లో కథనాలు వచ్చాయి. పట్టణంకు చెందిన కొంత మంది ముఖ్య నాయకులు సైతం బిఆర్‌ఎస్‌ను వీడనుండగా త్వరలో కాంగ్రెస్‌లో చేను న్నట్లు విశ్వసనీయంగా సమా చారం. పార్టీ నాయ కులతో పాటు మరి కొంత మంది కౌన్సిలర్‌లు సైతం కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమా చారం. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో బిఆర్‌ఎస్‌కు కౌన్సిలర్‌ల రాజీనామా ప్రభావం చూపనున్నది.

# క్రిస్టియన్లను అభివృద్ధే బిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం

### నర్సంపేట బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది

*నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త*

క్రిస్టియన్ మైనార్టీల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ సోదరులు, ప్రజాప్రతినిధులు, నర్సంపేట పట్టణంలోని జిఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన క్రైస్తవ ఆశీర్వాద కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా పెద్ది హాజరై మాట్లాడుతూ మీ బిడ్డగా అవకాశం ఇచ్చారు. ఆ యేసు క్రీస్తు దీవెనల వల్ల ఎమ్మెల్యేగా గెలిచాను. నేను చేసిన అభివృద్ధిని మీరు కళ్లారా చూశారు. మీ ఆశీర్వాదం ఉన్నది కాబట్టే మారుమూల ప్రాంతంలో పుట్టిన నాలాంటి రైతు బిడ్డకు ఎమ్మెల్యే అయ్యే అవకాశాన్ని దేవుడు అనుగ్రహించారు. ఆ ప్రభువు కృప వల్లె నేను ఎమ్మెల్యే అయి మీకు సేవ చేసే భాగ్యాన్ని దయచేశాడు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత రెండు సంవత్సరాలు కరోనా మహమ్మారి మనల్ని పట్టి పీడించిందన్నారు. కేవలం రెండున్న సంవత్సరాలలో నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని మీరు గమనించా లన్నారు. నియోజకవర్గంలో 118 చర్చిల మరమ్మత్తు కోసం, నూతన చర్చిల నిర్మాణం కోసం పాస్టర్లందరు నన్ను కలవడం జరిగిందన్నారు. ఆ దేవున్ని దయ వల్లే ఈ పనులకు సీఎంచే స్పెషల్ డెవల ప్మెంట్ ఫండ్(ఎస్‌డీఎఫ్) ద్వారా నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గత పాలకులు నియోజక వర్గం లోని చర్చిల అభివృద్ధి, మైనార్టీల సంక్షేమం విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేశారో మీరే ఆలోచించాలన్నారు. క్రిస్మస్ పండుగ సమయంలో ప్రతి గ్రామంలో, పల్లెల్లో తండాల్లో ఉన్న ప్రతి చర్చిని దర్శించిన ఎమ్మెల్యే నేనే అన్నారు. నియోజకవర్గంలో 100 శాతం చర్చిల నిర్మాణం కోసం తప్పకుండా ప్రయత్నం చేస్తానని మాటిస్తున్నానన్నారు. నా నోట నుంచి ప్రతి మాట ఒక జీవోనే మంచి పని జరిగే ప్రతి చోట కచ్చితంగా చెడు ఉంటుందన్నారు. పాస్టర్ల కోరిక, విజ్ఞప్తి మేరకు నర్సంపేట పట్టణంలో




క్రైస్తవుల కోసం శ్మశానవాటిక నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. సీఎం చొరవతో క్రిస్టియన్ భవన్‌ను నర్సంపేట నియోజకవర్గంలో నిర్మించడానికి నిధులు మంజూరయ్యాయన్నారు. స్థల పరిశీలన కూడా పూర్తయిందన్నారు. త్వరలో భవనాన్ని నిర్మించి అందుబాటులోకి తీసుకొస్తా నన్నారు. మళ్లీ నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిపి, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, క్రిస్టియన్ ఫెలోషిప్ బాధ్యులు, దైవసేవకులు, పరిచారకులు, సంఘ పెద్దలు, విశ్వాసులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సస్పెన్స్‌లో పరకాల బిజెపి, కాంగ్రెస్ టిక్కెట్లు!

### - ఆశావాహుల్లో ఉత్కంఠ టెన్షన్

*పరకాల- ప్రభాతవార్త*




పరకాల అసెంబ్లీ సెగ్మెంట్‌లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించకపోవడంతో సస్పెన్స్ నెలకొంది. ఈ మేరకు పరకాల టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ఆ పార్టీలకు చెందిన నేతలు అభ్యర్థిత్వం కోసం పరకాల స్థానానికి దరఖాస్తు చేసుకున్నారు. ఆ రెండు పార్టీల అధిష్ఠాన వర్గాలు ఇప్పటి వరకు తమ అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆయా పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. బిజెపి నుంచి నలుగురు కాంగ్రెస్ నుంచి పలువురు ఆయా పార్టీల అధిష్ఠానానికి దరఖాస్తులు సమర్పించుకున్నారు. ఈ నేపథ్యంలో అధిష్ఠానం కూడా సందిగ్ధ పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఎవరికి టికెట్ ఇవ్వాలో తేల్చుకోలేని సంశయ పరిస్థితి పరకాల స్థానానికి ఏర్పడింది. ఇప్పటికే ఆ పార్టీలు అసంతృప్తిని సెగలు రాజుకోవడం గమనార్హం. ఈ క్రమంలో అధిష్ఠానం అచూతూచి అభ్యర్థుల ఎంపికలో తలమునకలవుతున్నట్లు సమాచారం. గెలుపు గుర్రాలకే టికెట్ ఇవ్వాలని ఆయా పార్టీల అధిష్ఠాన వర్గాలు యోచిస్తున్నట్లు తెలిసింది. ఓటర్లను ప్రభావితం చేసే నేతకే పార్టీ టికెట్ ఖరారు చేసే దిశలో ఆ పార్టీలు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## నా గెలుపు నల్లేరుమీద నడకలాంటిది

### -ఎమ్మెల్యే రెడ్యానాయక్

*మరిపెడ, అక్టోబర్24, ప్రభాతవార్త*



డోర్నకల్ నియోజకవర్గంలో టిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు నల్లేరుమీద నడకలాంటిదని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటికేంద్రంలోని టిఆర్‌ఎస్ నాయకులు రాంపల్లి అబ్బయ్య, గంట్ల శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టిఆర్‌ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందాయన్నారు. సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రతిపక్ష నాయకులకు ఎన్నికల్లో డిపాజిట్ రాకుండా చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, సొసైటి ఛైర్మన్ చావల యాదగిరిరెడ్డి, నాయకులు కృష్ణ, మాలి, బాలాజీ, సయ్యద్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి ఆలయంలో జిల్లా ఎస్పి పూజలు

*కురవి, అక్టోబర్24, ప్రభాతవార్త*

విజయదశమి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ జి పాటిల్ భద్రకాళి సమేత వీరభద్రస్వామిని మంగళ వారం కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. ఆలయ అర్చ కులు సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అనం తరం తీర్థప్రసాదాలు అంద జేశారు. జిల్లా ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.



# నగరంలో దేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపు

## గంగమ్మ ఒడిలోకి గౌరమ్మ..

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్

వరంగల్ మహానగరం 23వ డివిజన్ కొత్తవాడ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపు పూజల ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి ఉద్వాసన పూజా, విజయ దశమి సందర్భంగా శమీ పూజలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 28వ డివిజన్ కార్పొరేటర్ గందవి కల్పన నవీన్ నివాసంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమకు తొమ్మిది రోజులు పాటు ప్రత్యేక పూజలు హోమాలు, విజయదశమి రోజున ఉద్వాసన, శమీ పత్రికి పూజలు



నిర్వహించారు. ముగింపు రోజు అమ్మవారికి వివిధ రకాల ప్రసాదాలతో నైవేద్యం సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు శమీ పత్రి అందరికి అందజేశారు. అనంతరం అమ్మవారి ప్రతిమలను గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ పూజా కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన సేవలకు భక్త బృందం, కంభంపాటి కుమారస్వామి, మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్, యెలుగం వెంకట మల్లు, శ్రీనివాస్ చిన్నవీరస్వామి, ప్రకాశ్, మాలోతు జయరాం, శివ గ్రాఫిక్స్, డిఎస్‌కె.సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దసరా, జెండావిష్కరణ సంబురాలు

**- దేశంలో ఎక్కడ లేని విధంగా దసరానాడు జాతీయజెండా ఆవిష్కరణ ఓప్రత్యేకత**

**-గ్రామపంచాయితీ ప్రథమ పౌరుడు సర్పంచ్ బన్సిలాల్ చేతులమీదుగా జెండావిష్కరణ**

*గార్ల, అక్టోబర్23 ప్రభాతవార్త:*


జాతీయభావాన్ని, జాతి మత సమైక్యాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటు అందుకు చిహ్నంగా ప్రతియేటా విజయ దశమినాడు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, ప్రముఖులు, అన్నిపార్టీల నాయకుల సమక్షంలో ఆనవాయితీగా వస్తున్న జాతీయ పతాక ఆవిష్కరణ, దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దసరా పండుగ సోమవారం రావడంతో ప్రజలు ఆలయాల్లో శివున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయ దశమినాడు దేశంలో ఎక్కడా జాతీయ జెండాను ఎగురవేసే ఆనవాయితీ లేని సాంప్రదాయం గార్లలో నవాబుల కాలంనుండి ఆన వాయితీగా వస్తున్న జెండావిష్కరణ నేటికి అమలుచేస్తు నాడు నవాబుల కాలంలో నవాబు ఏవిధంగా జెండా ఆవిష్కరణ నిర్వహించాడో అదే రీతిలో నిర్వహించడం జరుగుతుంది. సోమవారం ప్రతియేటా ఆనవాయితీగా ఇది 10వసారి గార్ల మేజర్ గ్రామ పంచాయితీ ప్రథమ పౌరుడుగా అజ్మీర బన్సిలాల్ ఉపసర్పంచ్, పాలకమండలి సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నిర్వహణ చేపట్టారు. సర్పంచ్ బన్సిలాల్ పద్మావతి దంపతులు తొలుత గ్రామ పంచాయితీ కార్యాలయం నుండి పాలకమండలి, ప్రముఖులు, సిబ్బంది, వివిధపార్టీల నాయకులతో కలిసి జాతీయజెండాను చేతభూని పురవీధుల గుండా మేళాతాళాలు, టాపాసుల మోతల నడుమ ప్రధాన పురవీధులలో ప్రదర్శనగా గాంధి పార్కు చేరుకొని అచట నుండి జెండా బజారు లోని మసీదుసెంటర్‌కు చేరుకొని మసీదుకు ఎదురుగా పూలతో అలంకరించిన జెండా గద్దెవద్ద సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనవాయితీ ప్రకారం 5కొబ్బరికాయలు కొట్టి అనంతరం జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ బన్సిలాల్, ప్రముఖులు బూడిద అరుణ్‌గౌడ్, వజ్రం నాగేశ్వరావు,లు మాట్లాడుతు జెండా ఆవిష్కరణానికి సంబందిత కారణాలు, బిన్నత్వంలో ఏకత్వంలాగ హిందు, ముస్లీంలు సహోదరులుగా కలిసి జీవిస్తు జాతి, మత సమైక్యాన్ని చాటుతున్నారని వివరించారు. అచటి నుండి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు, తదుపరి తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాలతో ఘనంగా జమ్మిచెట్టువద్ద శమీపూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించి అచటి నుండి ఊరుచివరన తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను ప్రజలతో ఆటు దర్శించుకున్నారు. ఇదంతా యేండ్ల తరబడి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కందునూరి ఉమా మహేశ్వరావు, మండల పంచాయితీ అధికారి, కార్యదర్శి కుమారస్వామి, ఏఎంసి మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరావు, వివిధ పార్టిల నాయకులు కందునూరి శ్రీనివాస్, సూత్రపు రాజుయాదవ్, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, జంపాల వెంకన్న, మురళి తారక రామారావు, యాకూబ్‌పాష, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, బిల్‌కలెక్టర్ సిబ్బంది కిషోర్, కలీం, రమేష్, సుధాకర్, ఆకారపుశ్రీను, పోలీస్ సిబ్బంది, ప్రముఖులు, బూడిద అరుణ్‌గౌడ్, కందునూరి ఉపేందర్, తాళ్ళూరి శ్రీను, టిటిడి దేవస్థాన ప్రచారమండలి కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, చిలక నర్సయ్య, వేషమల్ల రాజశేఖర్, అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు, లక్ష్మి, గ్రామ ప్రజలు, ప్రముఖులు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# దేదీప్యమానంగా జరిగిన దసరా మహోత్సవం

సంగెం, ప్రభాతవార్త

దేదీప్యమానంగా జరిగిన దసరా మహోత్సవం సంగెం మండల పరిధిలోని సంగెం గ్రామంతో పాటు అన్ని గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా మహోత్సవం అత్యంత వైభోవోపేతంగా నిర్వహించారు. సంగెం మండల కేంద్రంలో స్థానిక సర్పంచు గుండెటి బాబు ఆధ్వర్యంలో జరిగిన దసరా మహోత్సవములో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎంపీపీ కందకట్ల కళావతి జమ్మి చెట్టు వద్ద సంగమేశ్వరదేవాలయ ప్రధాన అర్చకులు అప్పె నాగర్జున శర్మ పూజలు నిర్వహించి ప్రతి భక్తునికి జమ్మి ఆకు అందించారు. తీగరాజుపల్లి, మొండ్రాయి గ్రామల్లో స్థానిక సర్పంచులు కర్జుగుత్త రమ గోపాల్, గూడ కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్ళలో రావణసురవధ నిర్వహించారు. అనంతరం జమ్మి పూజలు గావించారు. తదితర అన్ని గ్రామాల్లో ప్రధాన



పూజారులచే జమ్మి చెట్ల వద్ద పూజలు నిర్వహించారు. విజయదశమి మహోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ విజయదశమి మహోత్సవాల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఆకర్షనీయంగా కనిపించారు. దసరా ఉత్సవాల సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛానీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ భరత్ ఆధ్వర్యంలో సమాస్యాత్మక గ్రామాల్లో భందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంగెం మండలం జెడ్‌పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, మండల రైతు కన్వీనర్ కందకట్ల నరహరి, జిల్లా ఎంపిటిసిల ప్రధాన కార్యదర్శి రంగరాజు నరసింహ స్వామి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలుగురు సాగర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసిలు, ఉప సర్పంచులు, గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి

రాయపర్తి, అక్టోబర్ 24, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎనగందుల ప్రభాకర్ అనారోగ్యంతో మరణించాడు. మండలంలోని మైలారం గ్రామానికి బిఆర్ఎస్ నాయకులు గూడెల్లి యాకయ్యకుమారుడు పోలీస్ కానిస్టేబుల్ గూడెల్లి రాజేష్, కరెంటు షాక్‌తో మరణించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి రైతుబందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, సర్పంచ్‌లు గారే నర్సయ్య, లేతాకుల సుమతియాదవ్‌రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ ఆష్రఫ్ చందు, రాము, యాదవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధికార లాంచనాలతో పోలీస్ కానిస్టేబుల్ అంత్యక్రియలు

రాయపర్తి, అక్టోబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని మైలారం గ్రామానికి చెందిన టిఎస్‌పిఎస్పీ పోలీసన కానిస్టేబుల్ గూడెల్లి రాజేష్ అంత్యక్రియలు అధికార లాంచనాలతో సోమవారం నిర్వహించారు. టీఎస్‌దపిఎస్పీలో పోలీస్ కానిస్టేబుల్‌గా విదులు నిర్వహిస్తున్న రాజేష్ విధి నిర్వాహణలో కరెంటు షాక్‌తో మరణించగా సోమవారం తన స్వగ్రామం మైలారం గ్రామంలోని స్వశానవాటికలో అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఎస్పీ, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవ్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విజయదశమి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో విజయదశమి వేడుకల్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్థానికులు తమ ఇండ్లలో పూజలు నిర్వహించగా తమ వాహనాలకు సైతం పూజలు నిర్వహించారు. ఉదయం వేళలో శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శ్రీ యోగా ఉగ్ర లక్ష్మి నరసింహస్వామి వార్ల ఉత్సవ మూర్తులతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను అలంకరించి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లకిలపై ఆసీనులను చేశారు.




# రూ.3కోట్ల విలువచేసే బంగారం పట్టుకున్న పోలీసులు



*రఘునాథపల్లి, అక్టోబరు 24 (ప్రభాతవార్త) :* ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి బంగారం తరలిస్తున్న వాహనాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ ఎస్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐ సట్ల రాజు, రఘునాథపల్లి రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ చాగర్ల రఘుపతి కలిసి కోమల్ల టోల్‌ప్లాజా వద్ద సోమవారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ నుంచి బీవీసీ లాజిస్టిక్ చెందిన టీఎస్08 యుజీ8122 నెంబరుగల వాహనంలో టైటాన్ గోల్డ్‌షాప్స్, మలబార్ గోల్డ్ షాప్స్‌కు సంబంధించిన బంగారాన్ని ఎలక్షన్ కమిషన్ నుంచి ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా తరలిస్తుండగా కోమల్ల టోల్‌ప్లాజా వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో టైటాన్ కంపెనీకి సంబంధించిన 2506.56గ్రాముల కాగా, దీని విలువ ఒక కోటి 55లక్షల 4వేల 623ఉండగా, మలబార్ గోల్డ్‌కు సంబంధించి 2934.836గ్రాముల బంగారం ఉండగా దీని విలువ ఒకకోటి 54లక్షల 48వేల 66రూపాయలు ఉందని, మొత్తం కలిపి బంగారం విలువ ఐదుకిలోల 441గ్రాములు పోలీసులు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. దీని విలువ మొత్తం మూడుకోట్ల 9లక్షల 53వేల 250రూపాయలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ బంగారాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు ఐటీ డిపార్ట్‌మెంట్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు. దీనిపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పండుగ పూట విషాదం

*తరిగొప్పుల, అక్టోబరు 24 (ప్రభాతవార్త) :*



అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తె పండుగ పూట అకస్మాత్తుగా మరణించడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికిచెందిన ఆకుల నాగరాజు-రాధిక దంపతుల ఏకైక కుమార్తె రిత్విక(4) సోమవారం దసర పండుగ సందర్భంగా కరీంనగర్ జిల్లా అన్నారంగా గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లిందని, ఈసందర్భంగా అందరువనిలో నిమగ్నమై ఉండగా బాలిక ఆడుకుంటు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిగుంతలో పడి మృతిచెందింది. పండుగ పూట ఒక్కగానొక్క కుమార్తె నీటిగుంతలో పడి మృతిచెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## లింగాలఘణపురం పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ

*జనగామ, అక్టోబరు 24 (ప్రభాతవార్త) :*



దసరా ఉత్సవాలలో భాగంగా లింగాలఘణపురం మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పురోహితుడు అవ్వారు ఉమానాథ్‌శర్మ ఆయుధ పూజ, వాహనాలపూజ, శమీవృక్షానికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా బాణాసంచా కాల్చి సిబ్బందికి మిఠాయిలు పంపిణీచేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీరన్న, నరసయ్య, బాబు, భాస్కర్, నరేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగలో మహిళలకు బహుమతుల ప్రధానం

*రఘునాథపల్లి, అక్టోబరు 24 (ప్రభాతవార్త) :* మండలంలోని మండేలగూడెం గ్రామంలో జరిగిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో ఎంపికైన ఆకర్షణీయమైన బతుకమ్మలకు పొన్నాల వీరమ్మ మనుమడు పొన్నాల సంధ్య నాగరాజు దంపతులు పొన్నాల ప్రతాప్ చేతులమీదుగా సోమవారం బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి ఆరె యాదలక్ష్మీ, గాదె సిద్దెంకి, వసంత, చిలుపూరి లలిత, గనిపాక కవి,త పల్లపు అంజమ్మ, ద్వితీయ బహుమతులను ద్యాగల లత, గాదె సిద్దెంకి కవిత, చిలూపూరి కావేరి, బోనాసి రేణుక, పల్లపు లాస్య, తృతీయ బహుమతిని పరిశ రజిత, ఆకుల చంద్రకళ, పొనగంటి ఇందిర, పల్లపు మమత గెలుచుకున్నారు. అలాగే బతుకమ్మ పాటలు పాడినవారు కొట్టె వెంకటమ్మ, ద్యాగల మల్లమ్మ, ద్యాగల సరోజన, మదుపు దేవేంద్ర, బోనాసి అరుణ, పల్లపు చంద్రమ్మ గెలుచుకున్నారు. పొన్నాల నాగరాజు కుటుంబానికి గ్రామసర్పంచ్ ఉత్తెపు ఉమారాణి సత్యనారాయణ, ఉపసర్పంచ్ పుప్పాల వేణుకుమార్, గాజుల వెంకటేశ్వర్లు, పుప్పాల వేణుకుమార్, ఆకుల వినోద్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు.



## వైభవంగా దసరా పర్వదిన వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన దసరా పర్వదిన వేడుకలను జనగామ జిల్లాప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఆలయాలలో వాడ వాడన పెద్దలు పూజరుల సమక్షంలో శమీ పూజలు నిర్వహించి ఒకరినొకరు జమ్మి పంచుకుని అలైబలై తీసుకుంటు దసరా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అదేవిధంగా జనగామ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజకు జనగామ డీసీపీ సీతారాం, ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మంగళవారం బతుకమ్మ కుంటలో నిర్వహించిన దసరా పర్వదినం సందర్భంగా రావణసుర దహనం కార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యేముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మార్కెట్ కమిటీచైర్మన్ బాల్దె సిద్దిలింగం, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెంబర్తి చెక్‌పోస్టును తనిఖీచేసిన సీపీ

*జనగామ, అక్టోబరు 24 (ప్రభాతవార్త) :*



తెలంగాణ శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వరంగల్ కమిషనరేట్ పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సిద్దమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం అర్ధరాత్రి జనగామ జిల్లా పెంబర్తి గ్రామశివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ తనిఖీల్లో కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీల తీరును పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా చెక్‌పోస్టు సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పోలీస్ కమిషనర్ చెక్‌పోస్టు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ జనగామ రైల్వేస్టేషన్‌లో పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలను పర్యవేక్షించారు.

## జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజ

*జనగామ టౌన్, అక్టోబరు 24 (ప్రభాతవార్త) :*



దసరా పండుగను పురస్కరించుకుని జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయుధాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం శమీ వృక్షం వద్ద సీఐ శ్రీనివాస్ పూజలు నిర్వహించడంతోపాటు పోలీస్ అధికారులు, సిబ్బందికి శమీవృక్షపత్రాలు, మిఠాయిలను అందచేసి దసర పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను నిర్వమించుకుంటున్నామని, సమాజంలో చెడు పారద్రోలేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తుందని, ప్రతీ ఒక్కరూ తాము తలపెట్టిన పనులను విజయవంతంగా పూర్తిచేయాలని ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సృజన్, అరుణ్, మాచర్ల శ్వేత, తిరుపతి, ఏఎస్ఐ మనోహార్‌తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివారి కళ్యాణం

*చిల్పూర్, అక్టోబరు 24 (ప్రభాతవార్త) :* చిల్పూర్ మండలం చిల్పూర్ గుట్ట శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి సన్నిధిలో స్వామివారికి అత్యంత వైభవంగా హోమం, సువర్ణ పుష్పాలతో పాదపద్మారాధన సేవలు అత్యంత వైభవంగా భక్తులకు కన్నుల విందుగా అర్చకులు నిర్వహించారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కిరణ్మయి దంపతులు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, వీరన్న,విశాల్, రాజశేఖర్, భక్తులు హాజరై తీర్థప్రసాదములు స్వీకరించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని హైదరాబాద్ వాస్తవ్యులు లాలం కార్తక్ చక్రవర్తి, రమాదేవి కుటుంబ సభ్యులు నిర్వహించారు.



# ఆరు గ్యారంటీ పథకాలతో అధికారంలోకి రావడం ఖాయం

**- ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి**



*బచ్చన్నపేట, అక్టోబరు 24 ప్రభాతవార్త :* కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానంలో భాగంగా ఆరు పథకాల గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తథ్యమని జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం బచ్చన్నపేట మండలంలోని నక్కవానిగూడెం, ఇటుకాలపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పలు పార్టీలకు చెందిన నేతలు కాంగ్రెస్‌పార్టీలో కొమ్మూరి సమక్షంలో చేరారు. అనంతరం కొమ్మూరి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్థానికేతరుడని, తాను నియోజకవర్గానికి ఎంతో సేవ చేశానని స్థానికుడైన తనను ఆదరించి ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ చేతిగుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ఇటుకాలపల్లి, నక్కవాని గూడెం గ్రామ ప్రజలతో సంబంధం కలిగి ఉందని, ఏసమస్య వచ్చిన వెన్నంటి ఉండి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా ఎమ్మెల్సీగా ఎనిమిదేళ్ల నుంచి జనగామ నియోజకవర్గ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారటీ పథకాలను తూచ తప్పకుండా అమలు చేసి పేద ప్రజలకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నల్లగోని బాలకిషన్‌గౌడ్, జంగిటి విద్యానాథ్, నిడిగొండ శ్రీనివాస్, వంచ వెంకట్‌రెడ్డి, ఎండి.గౌస్, బుచ్చిరెడ్డి, మోహన్‌రెడ్డి, శివరాములు, ఆకుల నాగయ్య, బైరగోని కనకయ్య, కొలుగురి రాములు, నేరెళ్ల రాజయ్య, కొండయ్య, సంజీవరెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, అమృతరెడ్డి, ఐలయ్య, కిష్టయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు

*రఘునాథపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త :* మండలంలో దసరా పండుగ వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రఘుపతి ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఈసందర్భంగా దసరా వేడుకల్లో భాగంగా ప్రజలు పాలపిట్టను దర్శనం చేసుకుని అనంతరం జమ్మి ఆకులను పరస్పరం ఇచ్చిపుచ్చుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దసరా వేడుకలలో జడ్పీటీసీ బొల్లం అజయ్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్, సర్పంచ్‌లు కొయ్యడ మల్లేశ్, గొరిగె భాగ్య రవి, మడికంటి మాధవి, సురేందర్‌రెడ్డి, గవ్వాని విజయ, నాగేశ్వరరావు, ఉత్తెపు ఉమారాణి, సత్యనారాయణ పాల్గొన్నారు.



## రఘునాథ్‌పల్లి గ్రామంలో చోరీ

*జఫర్‌గడ్, అక్టోబరు 24 ప్రభాతవార్త :* మండలంలోని రఘునాథపల్లి గ్రామానికి చెందిన మడూరు ఎల్లస్వామి ఇంట్లో దొంగలు పడి బంగారం, నగదు దొంగిలించినట్లు ఎస్‌ఐ మహేందర్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఎల్లయ్య ఆయన మనుమరాలు బిడ్డ కుమార్తె మృతిచెందడంతో వారికి ఇంటికి వెళ్లి అంత్యక్రియలు నిర్వహించి సోమవారం రాత్రి ఇంటికి రావడంతో ఇంటి తలుపులు తెరిచి ఉండడం, ఇంట్లోని వస్తువులు చిందర వందరగా పడి బీరువా తెరిచి ఉందని, అందులోని 40వేల రూపాయలతోపాటు వంటగదిలోని పోపుడబ్బాలు దాచుకున్న బంగారం వెండి వస్తువులు దొంగిలించినట్లు తెలిపారు. నగదుతోపాటు బంగారం, వెండి మొత్తం విలువ రెండులక్షల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే రాజయ్యకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్‌ఎస్ నాయకులు

*చిల్పూర్, అక్టోబరు 24 ప్రభాతవార్త :* చిల్పూర్ మండల నియోజకవర్గం ఇన్‌చార్జి కేసిరెడ్డి మనోజ్‌రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఆయనతోపాటు బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు రఘునాథపల్లి మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా బీఎస్ఎఫ్ బలగాలతో కవాతు

*జనగామ టౌన్, అక్టోబరు 24 ప్రభాతవార్త :* జిల్లా వ్యాప్తంగా మంగళవారం బీఎస్‌ఎఫ్ ప్రత్యేక బలగాలతో స్థానిక పోలీసులతో కలిసి కవాతును నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలో మంగళవారం ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి సమక్షంలో సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వరయంలో బీఎస్‌ఎఫ్, స్థానిక పోలీసులు పట్టణంలోని సోషల్‌వెల్ఫేర్ స్కూల్ నుంచి జనగామ చౌరస్తా వరకు పెద్దఎత్తున కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా అనుసరించాలని, వ్యక్తిగత విభేదాలకు వెళ్లకుండా ప్రతీ ఒక్కరుస్నేహపూర్వకంగా ఉండాలన్నారు. సోషల్‌మీడియాలో ఒకరిపై ఒకరు దూషించుకోవడం లాంటి ప్రకటనలు చేస్తే అడ్మిన్‌లపై చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు. కవాతులో స్థానిక ఎస్‌ఐలు సృజన్, అరుణ్, మాచర్ల శ్వేత, తిరుపతి, ఏఎస్‌ఐ మనోహర్‌తోపాటు పోలీస్ సిబ్బంది తోపాటు బీఎస్‌ఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.



\- గ్రామాల్లో ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ రఘుచందరన అన్నారు. జఫర్‌గడ్ మండలకేంద్రంలో ఏసీపీ రఘుచందర్ ఆధ్వర్యంలో కేంద్రంలోని బలగాలతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని, గ్రామాల్లోని వడ్డేగూడెం, జఫర్‌గడ్ గ్రామాల్లో అన్ని వీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్‌ఐ మహేందర్, వర్ధన్నపేట ఎస్‌ఐ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

\- కొడకండ్ల మండలకేంద్రంలో ఏసీపీ రఘుచందర్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని వీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐ విశ్వేశ్వర్, ఎస్‌ఐలు శ్రావణ్‌కుమార్, శ్రీకాంత్, శ్రావణ్, భద్రత బలగాలు సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

*బచ్చన్నపేట, అక్టోబరు 24 ప్రభాతవార్త :*



అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. మంగళవారం మండలకేంద్రంలోని పలు కూడళ్లలో వాహనాలను తనిఖీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్ర తరలించే వారిపై నిఘానుపెంచామన్నారు. కార్లు, జీపులు, క్రూయిజర్లు, ఆటోలు, ట్యాక్సీలు, డీసీఎంలు, ట్రాలీ ఆటోలు తదితర ప్రైవేటు వాహనాలను ఆపి తనిఖీచేశారు. డబ్బులు, ఇతర వస్తువులపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. అనుమానం ఉన్న ప్రతీ వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే బచ్చన్నపేటలో అటుగా వెళ్లుతున్న కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వాహనాన్ని ఈసందర్భంగా తనిఖీ చేశారు.

## పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజలు

*తరిగొప్పుల, అక్టోబరు 24 ప్రభాతవార్త :*



మండలపరిధిలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ దూదిమెట్ల నరేష్ ఆధ్వర్యంలో పురోహితులు సతీష్ శర్మ సమక్షంలో ఆయుధ, వాహనపూజలను సోమవారం నిర్వహించారు. అనంతరం పోలీసులు సిబ్బందితో కలిసి ఒకరినొకరు మిఠాయిలు పంచుకుని అందరికి దసరా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని అన్ని గ్రామాలలో దసరా ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఏఎస్‌ఐ గౌస్‌పాషా, భిక్షపతి, సురేష్, శ్రీనివాస్, బాలాజీ ప్రజలు పాల్గొన్నారు.

## దసరా పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీధర్‌రావు

*చిల్పూర్, అక్టోబరు 24 ప్రభాతవార్త :* చిల్పూర్ మండలం పల్లగుట్టలో తెలంగాణ పండుగ మనసాంప్రదాయ బద్ధంగా జరిగే దసరా ఉత్సవాలలో చిల్పూర్ గ్టుట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని దసరా ఉత్సవాలను ఘనంగా జరిపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతీ ఒక్కరికి దసరా శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్, మండల ఉపాధ్యక్షులు వెలుపల గట్టయ్య పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## రమణన్న గెలుపు కోసం ప్రత్యేక పూజలు

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్25



భూపాలపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మరో మారు ఎంఎల్ఎగా గెలవాలని కోరుతూ పట్టణంలోని దుర్గామాత మండపంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం కేసిఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని కోరుతూ, అదే విధంగా గండ్ర వెంకటరమణారెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ పూజలు చేపట్టారు. భూపాలపల్లి నియోజక వర్గంను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలబెట్టిన ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మరో మారు విజయం సాధిస్తారని బుర్ర రమేష్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మడికొండ రాకేష్, అజ్మీర అనిల్, అరుణ్ తదితరులు పాల్గోన్నారు.

## కౌన్సిలర్ పార్టీ మారినా మేము బిఆర్ఎస్‌లో ఉంటాం

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్25



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ కాంగ్రేస్ పార్టీలో చేరినా మేము మాత్రం బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతామని, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని ఆ వార్డుకు చెందిన నాయకులు వెల్లడించారు. 22వ వార్డు బిఆర్ఎస్ అద్యక్షులు కటుకోజ్వల రాజు అద్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించగా వార్డుకు చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్ఎ గారి నాయకత్వంలో పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుటకు కృషి చేస్తామని ప్రకటించారు. మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్, నాయకులు బుర్ర కుమారస్వామి, బుర్ర సదానందం, చంద్రమౌళి, బాలాజీ, లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో దుర్గామాత నిమజ్జనం

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్25



భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో దుర్గామాత విగ్రహంను అత్యంత వైభవంగా నిమజ్జన కార్యక్రమంను చేపట్టారు. గ్రామంలో దుర్గామాత విగ్రహంను ప్రతిష్టించి నవరాత్రులు అమ్మవారిని కొలిచిన అనంతరం మంగళవారం కాళేశ్వరం గోదావరి నది తీరానికి నిమజ్జనంకు తరలించారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని ఊరేగింపు చేస్తూ కోలాటాలతో ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గవైశ్య సంఘం నాయకులు సిరుప లక్ష్మినారాయణ, తోడుపునూరి వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

## దసరా ఉత్సవాలు జరపని పాలక వర్గం

### నిరుత్సాహ పడ్డ పట్టణ ప్రజలు

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్25

భూపాలపల్లి మున్సిపాలిటి పాలక వర్గం ఈ సారి దసరా పండుగ ఉత్సవాలను పట్టణంలో నిర్వహించకపోవటం పట్ల ప్రజలు నిరుత్సాహపడ్డారు. ప్రతి ఏటా దసరా పండుగ సందర్భంగా పట్టణంలోని బిఆర్అంబేద్కర్ స్టేడియంలో రావణసుర వధతో పాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించగా పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావటం జరిగేది. ఈ ఏడాది స్టేడియంలో రావణసుర వధ లాంటి కార్యక్రమాలు చేపట్టకపోవటంతో ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి కార్యక్రమాలను చేపట్టకపోగా ఇతర ప్రాంతాల్లో పాలక వర్గాలు రావణసుర వధ వంటి కార్యక్రమాలను చేపట్టడం విమర్శలకు తావిచ్చింది. దసరా ఉత్సవాలు పట్టణంలో చేపట్టక పోవటంతో పట్టణ ప్రజలు పాలక వర్గంపై తీవ్రంగా నిరసన తెలుపుతున్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజలు

దేవరుప్పుల, అక్టోబరు 24 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలకేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దసరా సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజ కార్యక్రమాన్ని ఎస్ఐ శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది వాహనాలకు, ఆయుధాలకు, రికార్డు పుస్తలకాకుస్థానిక అర్చకులు ఉప్పల రమేష్ శర్మ ఆయుధ, శాంతిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చెడుపై విజయానికి ప్రతీక విజయదశమి అని, దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతీ ఒక్క కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎస్ఐ శ్రావణ్‌కుమార్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, కానిస్టేబుళ్లు యాకేష్, అశోక్, రామకృష్ణ, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయదశమి వేడుకలల్లో పాల్గొన్న ఉప సర్పంచ్ దంపతులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిదిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకొని అమ్మవారి దేవాలయంలో ఉపసర్పంచ్ యడమకంటి ఝాన్సీలక్ష్మి, శివారెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శమీపూజ నిర్వహించారు. ఇందులో భాగంగా సంప్రదాయ పద్ధతిలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంప్రదాయ పద్ధతిలో వేదపండితులు నిర్వహించిన ఆయుధ పూజలు పాలొన్నారు. ఈ సందర్భంగా అందరికీ ఉప సర్పంచ్ ఝాన్సీలక్ష్మి దసరా శుభాకాంక్షలు తెలిపారు. నాగినేనిప్రోలు, రెడ్డిపాలెంన గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని, మంచి విజయాలు సిద్ధించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. వెంకటేశ్వర రెడ్డి, అప్పిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, యడమకంటి సుధాకర్‌రెడ్డి, కోట కృష్ణారెడ్డి, కోట జయరాజు, దారా దీనేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూజితకి కాంగ్రెస్ నాయకుల చేయూత

చర్ల, ప్రభాతవార్త:

ఆర్ కొత్తగూడెం గ్రామంకి చెందిన ఆకుల పూజిత గత కొంతకాలంగా చాలా అరుదైన వ్యాధితో బాధపడుతుంది. ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు చేమలమర్రి మురళీకృష్ణ, చీమకుర్తి వీరభద్రం వెంటనే చలించిపోయారు. తక్షణ సహాయం కింద ఇద్దరు చెరో 10వేల రూపాయలు వేసి మొత్తం 20వేల రూపాయల ఆమెకి అందజేశారు. వివరాలలోకి వెలితే పూజిత డిగ్రీ వరకు చదువుకుంది. కానీ అనుకొని వ్యాధి భారీనా పడడం వల్ల చదువుని అక్కడితో ఆపేసి ఎంటి వద్దనే ఉంటంది పలుసార్లు డాక్టర్స్‌నీ సంప్రదించగా ఆ వ్యాధి పేరు టకాయస్ అర్రిటైటిస్‌గా గుర్తించారు. అది చాలా అరుదైన వ్యాధిగా వెద్యులు చెప్పడంతో దిక్కతోచని స్థితిలో కుటుంబం ఉంది. కేవలం మందులకు నెలకు రూ.15వేల వరకు అవతుందని పూజిత తెలిపింది. ఎవరైన దాతలు ఉంటే ఆదుకోవాలి ఆ కుటుంబ కోరింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లి విద్యాసాగర్, బాలు, సతీష్ పెద్దిరెడ్డి, సుధాకర్, పాల్గొన్నారు.

## ఏపీఆర్‌పీఏ ఉపాధ్యక్ష, కార్యవర్గ సభ్యుడి ఏకగ్రీవ ఎన్నిక

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :





ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది. ఇటీవల కాలంలో ఖాళీలు ఏర్పడిన, ప్రమోషన్‌పై వెళ్ళిన వారి పోస్టులలో భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటర్న్ పర్సన్ అసోసియేషన్ డివిజన్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎస్.రాజబాబు, కార్యవర్గ సభ్యులుగా బీ.రాజులను మంగళశారం డివిజన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద్భంగా ఎస్.రాజబాబు, బీ.రాజు మాట్లాడుతూ .. సంఘం నాయమాలను అనుసరించి సంఘ కార్యక్రమాలలో విస్తృతంగా తిరిగి సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తమకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని, డివిజన్ నాయకత్వానికి, ఆల్‌పెన్షనర్స్ సభ్యులందరికి తమకు ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డీ.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార రధానికి పూజ చేసిన నాయకులు

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త :



విజయదశమి పర్వదినం సందర్భంగా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచార రథానికి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల శ్రీకనకదుర్గ అమ్మవారి గుడి దగ్గర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రచార రథ పూజా కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, ఎన్.ఎస్.యూ.ఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, పొదెం యమునారావు, మాగపూరాజు, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐక్యరాజ్యసమితి దినోత్సవం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో జికేఫ్ అగ్రో ఫారెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థవారు సోంపల్లి గ్రామంలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షనలో భాగంగా మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఐక్యరాజ్యసమితి యొక్క దినోత్సవం దాని యొక్క విశిష్టతను తెలియజేస్తూ మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రజియా బేగం, లలిత, సరస్వతి, సౌమ్య, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థి పేరు ప్రకటించ ముందే ప్రచార రథం సిద్ధం

### గడీలో ముస్తాబై ఉన్న కాంగ్రెస్ రథం

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మెదటి విడత అభ్యర్థుల్లో మానుకోట పేరులేదు. రెండవ విదతకు సంబందించి ఇంకాపేర్లు ప్రకటించలేదు. కాని అదిష్టానం నుండి ఏమైనా స్పష్టమైన హామి ఏమైనా లబించిందో ఏమోగాని డాక్టర్ మురళీనాయక్ ముందుగానే ఎన్నికల ప్రచార రథంను సిద్ధంచేసి ఉంచాడు. ప్రస్తుతం అ రథం కాంగ్రెస్‌పార్టీ జిల్లాఅద్యక్షుడి గడీలో అన్నిహంగులతో సిద్ధంగా ఉంది . ఈ ప్రచార రథంపై కాంగ్రెస్‌పార్టీ జాతీయఅధ్యక్షులు ఖర్గే తర్వాత అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి , శ్రీదర్‌బాబు, అంజన్‌కుమార్ యాదవ్, డాక్టర్ ఉమామురళీనాయక్, వేంనరేందర్‌రెడ్డి, భరత్‌చందర్‌రెడ్డి వాళ్ల పోటోలు మాత్రమే కన్పిస్తున్నాయి. అయితే మానుకోట సీటుకోసం ముగ్గురు మెదటినుండి పోటిపడుతు న్నారు. సర్వేలు అంటున్నారుగాని అదిష్టానం వద్దఎవ్వరి ఎక్కువ పలుకుబడి ఉంటే వారికే దక్కేఅవకాశమే ఉందనేఅబిప్రాయం కూడా కొంది కాంగ్రెస్ కార్యకర్తల నుండి వస్తున్నది. ఇచ్చిన నాడు ఇస్తిరి కాని అదిష్టానం అభ్యర్థి పేరు ప్రకటించక ముందే ఎలా తెలుసు టికెట్ మాకే వస్తుందని అంటే అదిష్టానం కూడా లీక్ చేస్తుందా అనేప్రశ్నలు కూడా వ్యక్తమవుతున్నాయి. పేరు ప్రకటించముందే ఎలా ప్రచార రథాలను సిద్ధంగా



ఉంచారు. అంటే ముందుగానే అదిస్టానమే గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఉండటం వల్లనే రథాలను తయారు చేసి ప్రచారంకు సిద్ధంగా ఉంచారుఅనే అబిప్రాయం వస్తుంది . మురళీనాయక్‌కు సీటు రావడంలో ప్రదాన భూమిక భరత్‌చందర్‌రెడ్డితే 2018లో కూడా మురళీనాయక్ సీటుకోసం తీవ్రంగా ప్రయత్నించి చివరిక్షణంలో చేజారి పోవడంతో, ఈ సారి అ తప్పిదం జరగకుండా ఉండటం కోసం అనాటి నుండే మానుకోట టికెట్ మురళీనాయక్‌కు ఇప్పించడం కోసం భరత్ చందర్ రెడ్డి తనశక్తినంత ఉపయోగించి సాదించాడనే ప్రచారం ఉంది. ఈసీటు కోసం ఇంకా తమ ప్రయత్నాలను విరమించని కేంద్రమాజీమంత్రి బలరాంనాయక్, జాతీయఅ దివాసీ ఉపాద్యక్షులు రాష్ట్ర అదికార ప్రతినిది బెల్లయ్యానాయక్‌లకు అవకాశం లేనట్లుగానే కన్పిస్తుంది. అయితే బలరాంనాయక్ మాత్రం ఇంకా ఈసీటు కోసం మొండిపట్టు పడుతూనే ఉన్నాడు. అదిష్టానం వద్ద బలరాంనాయక్‌కు మంచి గుర్తింపే ఉంది తనకే సీటు గ్యారంటి అనుకుంటే చేజారి పోతుండటంతో అయ్యోమయ్యానికి గురైన బలరాంను అదిష్టాం యంపి ఇస్తామని చెప్పి బుజ్జగిస్తుందా? లేదంటే నీ ఇష్టమని చెప్పి చేతులు దులుపు కుంటుందా లేదంటే బలరాంవైపే మొగ్గుచూపి సీటు ఇస్తుందా అనేది ఒకటి రెండు రోజుల్లో తేలనుంది. మరోనేత బెల్లయ్యనాయక్‌కు కూడా లంబాడి గిరిజనుల్లో మంచి పట్టుఉంది లంబాడి హక్కుల పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తండాలను పంచాయితీలుగా చేపట్టాలని నినాదం ఇవ్వడమేగాక ప్రతి తండాను తిరగటం బారి ఉద్యమం చేసిన చరిత్ర. అదే విదంగా జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌లో గుర్తింపు పొందిన వ్యక్తి రాహుల్ జోడో యాత్రలో తెలంగాణ నుండి పూర్తిగా అ యాత్రలో పాల్గొన్న ఏకైన వ్యక్తి కూడా బెల్లయ్యనాయక్, రాహుల్ వద్ద గుర్తింపు ఉంది ఇలాంటి నేతకు యంపి టికెట్ లేదా మరో నామినేటెడ్ పోస్టు ఇస్తామని చెప్పి ఒపిస్తారా లేదంటే వీడినా ఇబ్బందిలేదనే దోరణిలో అదిష్టానం ఉంటుందో లేదో చూడాలి. ఈ ఇద్దరు పార్టీ కోసం టికెట్ రాకున్నాపెద్ద మనస్సు చేసుకుని అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తారో లేదో చూడాలి. కాని మొదట్లో ఉత్కంఠం అనుకున్నప్పటికి 15 రోజులుగా మురళీనాయక్‌కే టికెట్ వస్తుందనే ప్రచారం మాత్రం ప్రజల్లోకి వెళ్లింది దానికి అనుగుణంగానే ప్రచారరథాలు కూడా సిద్ధంగా ఉన్నాయి.

# తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ అభయహస్తం

### -కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హామీలన్ని అమలు చేస్తాం

*మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభయహస్తం లాంటిదని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం తన స్వంత గ్రామమైన మండలంలోని సోమ్లాతండాలో డిసిసి అధ్యక్షుడు భరత్‌చంద్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార రథానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటి పథకాల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంత రం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడు తూ.. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలందరు ధైర్యంగా ఉండి కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధినేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటి పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలని పార్టీ



నాయకులకు సూచించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెలా రూ.2500 చెల్లిస్తామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతుభరోసా పథకంలో భాగంగా ప్రతి ఏటా రైతులకు, కౌలురైతులకు రూ.15వేలు అందిస్తామని, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరిపంటకు రూ.500బోనస్ అందజేస్తామన్నారు. గృహ జ్యోతి పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామ న్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇల్లులేని వారికి ఇంటిస్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయిస్తామన్నారు. ఉద్యమకారులకు 250చ.గజాల ఇంటిస్థలం కేటాయిస్తామన్నారు. యువ వికాసం పథకంలో భాగంగా విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు అందజేసి ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నెషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత పథకం ద్వారా రూ.4వేల పెన్షన్ అందించి, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యభీమా కల్పిస్తామన్నారు. ఈ పథకాలన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రకాష్‌రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, నాయకులు భూక్య మంగ్యానాయక్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ ఉమ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, ఎంపిటిసి రాంచందర్, సర్పంచ్ బాలాజీనాయక్, గ్రామపార్టీ అధ్యక్షుడు వెంకన్న, అశోక్, సారిరామ్, విష్ణు, వార్డు సభ్యులు, పార్టీ ముఖ్యనాయకలు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రేస్ అద్యక్షులుగా నగేష్

*గార్ల, అక్టోబర్24 ప్రభాతవార్త:*



మండల యువజన కాంగ్రేస్ అద్యక్షులుగా గోపాలపురం గ్రామానికి చెందిన గోసు నగేష్‌ను నియమిస్తు రాష్ట్రయువజన కాంగ్రేస్ పార్టి అద్యక్షులు శివసేనారెడ్డి, ఉపాద్యక్షులు పోరిక సాయిశంకర్, ఇల్లందు నియోజకవర్గ అద్యక్షులు పత్రాన్ని జారిచేసినట్లు మండల కాంగ్రేస్ పార్టి కార్యనిర్వహక అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్ తెలిపారు. మంగళవారం నియామకపత్రాన్ని ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, శంషాద్‌బేగం, లతో కలిసి నగేష్‌కు అందజేశారు. నగేష్ మాట్లాడుతు నాపై నమ్మకం ఉంచి ఎంపికచేసిన రాష్ట్రయువజన అద్యక్షులు, కమిటికి, సహకరించిన సీనియర్ నాయకులు మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ రావూరి వెంకట్రామయ్య, సీనియర్ నాయకులు, పిసిసి సభ్యులు ఎడ్ల శ్రీరాంయాదవ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఎంపిటిసి వెంకట్‌లాల్, శంషాద్‌బేగం, లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, శంషాద్‌బేగం, దీకొండరాము, రమణ, నానిగౌడ్, తదితరులున్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

*గార్ల, అక్టోబర్24 ప్రభాతవార్త:*

నవంబర్1న ఇల్లందు పట్టణంలో జరిగే ప్రజా ఆశీర్వాద మహసభకు ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొంటారని మండలం నుండి వేలాధి తరలి సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ కోరారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రజా ఆశీర్వాద సభకు మండలంలో అన్ని గ్రామాల నుండి 10వేలకుపైగా జనసమీకరణ గూర్చి అభిప్రాయాలను చర్చిండం జరిగిందని పెర్కొన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ ఈనెల26న మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని తెలిపారు. బాలాజీతండా పంచాయితీ, శేరిపురం, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, చిన్నబంజరాతండా పంచాయితీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలవనున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకమిటి జిల్లా ఉపాద్యక్షులు మందనపు భాస్కర్‌రావు, రైతుబంధు సమితి మండల అద్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, కోట ఉత్తరయ్య, పులిచింతల వీరారెడ్డి, తోట కొండల్‌రావు, మాళోత్ బన్సిలాల్, వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, చింతా నాగరాజు, షఫి, పల్లెబోయిన లింగయ్య, ఉమేష్, తాళ్ళూరి శ్రీనివా స్, గంధసరి వీరన్న, వంగూరి అనిల్, సంగిశెట్టి ప్రభాకర్, ధరావత్ మంగ్యా, దూడపంగు ప్రవీణ్, మల్లెలసాయి, మునగాల లోకేష్, సోషల్‌మీడియా ప్రతినిధులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మాదిగల యుద్ధభేరి సభను జయప్రదం చేయాలి



*మహబూబాబాద్, అక్టోబర్24, ప్రభాతవార్త*

రాష్ట్రంలో మాదిగల సమస్యల పరిష్కార సాధన లక్ష్యంగా నవంబర్ 5న తలపెట్టిన మాదిగల యుద్ధబేరి మహసభను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండ్ర ఎల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మిర్యాల ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే శీతాకాల సమావేశంలో ఎస్సిల ఎబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగజాతికి కొంతమేర న్యాయం జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తుందని బిజెపి మోసపూరిత విధానాన్ని ఎండగట్టాలన్నారు. మాదిగల యుద్ధబేరి సభకు రాష్ట్రంలోని మాదిగలందరు భారీసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పులి శ్రీను, సందీప్, బాలకృష్ణ, రాధ, కుక్కల సుధ, రమ, రజిత, సంధ్య, నవీన్, కీర్తన, రవి, అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు

*మహబూబాబాద్, అక్టోబర్24, ప్రభాతవార్త*



దసరా పర్వదినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో సోమవారం విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణలో ప్రధాన అర్చకులు లక్ష్మినారాయణచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో పార్టీలకు అతీతంగా ప్రముఖులు హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాలపిట్టను చూసి తరించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, న్యాయవాది కేశవరావు, పర్కాల శ్రీనివాస్, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## యాకుబ్ ఆశయాలను కొనసాగిస్తాం

*చిన్నగూడూరు/మహబూబాబాద్ రూరల్, అక్టోబర్24, ప్రభాతవార్త*



జిల్లాలోని చిన్నగూడూరు మండలానికి చెందిన జంపాల యాకుబ్, వీరమ్మలకు తమ మనుమరాలు, కరీంనగర్ జూడిషియల్ మాజిస్ట్రేట్ సివిల్ జడ్జి సరళరేఖ సోమవారం నివాళులు అర్పించారు. మా తాత అయిన యాకుబ్ బడుగు బలహీన వర్గాలకు ఆదర్శంగా నిలిచారని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. గ్రామంలోని హైస్కూల్‌తోపాటు రామాలయ అభివృద్ధికి ఎంతగానో కృషిచేశాడని కొనియాడారు. మా తాత పేరు మీద కళామండపాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యాకుబ్ రెండవ కుమార్తె యశోధ, కళావతి, శారధ, కాదంబరి మనవళ్లు, మనవరాళ్లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్24, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాల్లో దసరా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండి కోలాహలంగా ఆయా గ్రామాల్లో ప్రజలు జమ్మిపూజ నిర్వహించారు. దేవినవరాత్రుల సోమ్లతండాలో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు హారతి ఇచ్చి పూజా కార్యక్రమాల్లో నిర్వహించారు. దసరా వేడుకల సందర్భంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు.

# చెడుపై మంచి విజయమే 'రావణవధ' : ఎస్సై క్రాంతికిరణ్

నెల్లికుదురు, అక్టోబర్ 24, ప్రభాతవార్త

చెడుపై మంచి గెలుపుకు సూచిగానే రావణ వధ కార్యక్రమం ద్వార ప్రజల్లోకి మంచిని తీసుకెళ్ళడం రావణ వధ ముఖ్యోద్దేశ్యమని ఎస్సై క్రాంతికిరణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో దుర్గామాత ముగింపు కార్యక్రమాల్లో బాగంగా రావణవధ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని మండల కేంద్రానికి జెడ్ కెటగిరి నిర్వాహాకులు మొదటిసారి నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజలను ఆకట్టుకోగా తనివితీర వీక్షించారు, నిర్వాహాకులను అభినందించారు. కాగ రావణవధ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన స్థానిక ఎస్సై జితేందర్, సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వాణిశ్రీనివాస్, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ....మహాభారతంలో విజయదశమి రోజున పాండవ యోధుడైన అర్జునుడు కౌరవులను ఓడించిన రోజును చూచిస్తుందని, అదే విదంగా ఇతిహాసంలో మాత్రం శ్రీరాముని



ధర్మపత్ని సీతాదేవిని రాక్షసరాజు రావణసూరుడు లంకకు ఎత్తుకెళ్ళిన క్రమంలో, శ్రీరాముడు రావణాసూరుడిని జయించి సీతాదేవని విడిపించిన రోజుగా చెప్పుకుంటామన్నారు. ఏది ఏమైనా చెడుపై ధర్మం గెలుస్తుందనే విజయదశమి రోజున నిర్వహించిన రావణవధ కార్యక్రమాన్ని నిర్వహించిన జడ్ కెటగిరి యూత్ అసోసియేషన్‌ను అభనందిస్తున్నామన్నారు. అనంతరం దుర్గామతాను మండల కేంద్రంలో వీదులు గుండా యాత్రరథంపై ఊరెంగిపుగా బజనలు, నృత్యాలు, భక్తుల సందడితో గ్రామంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండ్లపల్లి యాకయ్యతో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు, యువకులు, గ్రామప్రజలు, భక్తులు, నిర్వాహాకులు తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేట** : చెడుపై మంచి సాధించిన విజయాన్నే విజయదశమిగా జరుపుకుంటామని స్థానిక ఎస్సై గుండ్రాతి సతీష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రావణవధ కార్యక్రమాన్ని కిసాన్‌పరివార్ అధినేత భూపాల్‌నాయక్, ఇతరుల సహాకారంలో ఘనంగా నిర్వహించారు. ఈ కారక్రమానికి ముఖ్య అతిధులుగా ఎస్సై సతీష్, రజితారెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కర్ల నాగన్న, వార్డు సభ్యులు కిసాన్‌పరివార్ అధినేత భూపాల్‌నాయక్, మండల కోఆర్డీనేటర్ గణేష్, నిర్వాహాకులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

## విప్ రేగా కాంతారావు

పినపాక, అక్టోబర్ 24, ప్రభాతవార్త

కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని విప్ రేగా కాంతారావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరుపున మంజూరైన రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మండలంలో పర్యటించిన ప్రభుత్వ స్థానిక శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు మండల కేంద్రం గ్రామానికి చెందిన కొమరం రామచంద్రమూర్తి గతంలో బిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొంది ఉండగా ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రామచంద్రమూర్తి మరణించారు. స్పందించిన ప్రభుత్వ విప్ రేగా కాంతరావు ఇన్సు రెన్సు కు సంబంధించిన పత్రాలను స్వయంగా చొరవ తీసుకుని పంపించారు. అనంతరం ఇన్సు రెన్సు నుంచి మంజూరైన రెంటు లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు పార్టీ ఇన్సు రెన్సు సదుపాయం కల్పించిందని, పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు



చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు ఈ బీమా సదుపాయం కల్పించినట్టు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం కంటికి రెప్పలా కాపాడుకుటుందని అన్నారు. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని, ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు తమ పాలన సాగిస్తున్నామ న్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో రాజకీయాలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు పారదర్శ కంగా అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, స్థానిక సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు, అధ్యక్షులు చింతపంటి సత్యం, గ్రామ అధ్యక్షులు సత్తిరెడ్డి, కటకం గణేష్, మన్యం మనుగడ పత్రిక రీజినల్ మేనేజర్ కొత్త దామోదర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాల నడుమ దసరా

## -అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు

## -తరలివచ్చిన భక్తులు, ఆయుధ పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 24:

మణుగూరు మండలంలోని ప్రజలు దసరా పండుగను అత్యంత ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. దీంతో అమ్మవార్ల ఆలయాలకు భక్తులు భారీ సంఖ్యంలో తరలివచ్చి దర్శించుకున్నారు. అన్ని అమ్మవార్ల ఆలయాల వద్ద అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు, సీఐ ఏ. రమాకాంత్‌లు పోలీస్ తమ సిబ్బందితో కలిసి భక్తిశ్రద్ధలతో ఆయుధపూజ నిర్వహించారు.



మండలంలోని మణుగూరు ఏరియా పీవీకాలనీ, బాంబేకాలనీ, ఏరియా ఆస్పత్రి, సమితిసింగారం, అశోక్‌నగర్, ముత్యాలమ్మ నగర్, మణుగూరు పట్టణంలో శ్రీకాళీమాత, కనకదుర్గ ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని భక్తులు శమీ, ఆయుధ పూజలు నిర్వహించారు. అన్ని ఆలయాల వద్ద నిర్వాహాకులు భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు, సీఐ ఏ. రమాకాంత్, ఎస్సైలు శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# శ్రీకనకదుర్గాదేవికి ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 24 :



మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్ గ్రామంలో శ్రీకనకదుర్గ దేవి పంచమ నవరాత్రి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా దసరా పండుగ సందర్భంగా పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, టీవీ సుబ్బారెడ్డి, నిట్టా జీవరత్నం, కనకయ్య, వెంకట్రావుగౌడ్, తరుణ్‌రెడ్డి, వెంకన్న, మధుకుమార్, లబ్ధుల్లా, మైబూబ్‌పాషా, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా విజయ దశమి వేడుకలు

అశ్వాపురం, అక్టోబర్24, ప్రభాతవార్త.



మండలంలోని 24గ్రామ పంచాయతీలలో సోమవారం విజయదశమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామదేవతలకు జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో సీఐ రవీందర్ ఆధ్వర్యంలో పురోహితుడిచే ఆయుధ పూజ నిర్వహించారు. దసరా సందర్భంగా నిర్వహించిన శమీపూజలో జమ్మిచెట్టు ప్రాముఖ్యతను పాండవులు అరణ్యవాస సమయంలో జమ్మిచెట్టుపైనే వారి ఆయుధాలను ఎందుకు దాచారో పురోహితులు వివరించారు. మండల ప్రజాప్రతినిధులు ప్రజలు దసరా వేడుకలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన ఆయుధ పూజలో ఎస్సైలు తిరుపతిరావు, సురేష్ సిబ్బంది పాల్గొన్నారు. వాహనదారులు వాహనాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

# పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజలు

దేవరుప్పుల, అక్టోబరు 24 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దసరా సందర్భం గా భక్తిశ్రద్దలతో ఆయుధ పూజ కార్యక్రమాన్ని ఎస్ఐ శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది వాహనాల కు, ఆయుధాలకు, రికార్డు పుస్తలకాకుస్థానిక అర్చకులు ఉప్పల రమేష్ శర్మ ఆయుధ, శాంతిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చెడుపై విజయానికి ప్రతీక విజయదశమి అని, దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతీ ఒక్క కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎస్ఐ శ్రావణ్‌కుమార్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, కానిస్టేబుళ్లు యాకేష్, అశోక్, రామకృష్ణ, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ రాజేశ్వరిదేవిగా దుర్గమ్మకు పూజలు

**గూడూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గామాతను రాజరాజేశ్వరిదేవిగా భక్తులు కొలుచుకున్నారు. ఈనెల 15 నుండి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాగా రోజుకో రూపంలో భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దుర్గామాత దీక్ష తీసుకున్న భక్తులతో పాటు మండపాల వద్దకు వస్తున్న భక్తులు ఈ పూజలను కొనసాగిస్తున్నారు. కాగా మంగళవారం చివరిరోజు రాజరాజేశ్వరిమాతగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గూడూరులోని దుర్గా బేకరి వద్ద ఉన్న అమ్మవారి మండప ప్రాంగణంలో భక్తులు చండీయాగం నిర్వహించారు. ఇదిలా ఉండగా మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో మంగళవారం అమ్మవారి విగ్రహ నిమజ్జన వేడుకను భక్తులు ఘనంగా నిర్వహించారు. మండపం నుండి అమ్మవారిని గ్రామంలో ఊరేగించి గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేసారు. అంతకు ముందు తొమ్మిదిరోజుల పాటు అమ్మవారికి ధరింపజేసిన చీరెలను వేలం వేసారు. కాగా గూడూరు, పొనుగోడు గ్రామాల్లో ఈనెల 25న దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేసి నవరాత్రి ఉత్సవాలకు ముగింపు పలకనున్నారు.



# ఘనంగా దసరా వేడుకలు

**కేసముద్రం రూరల్, అక్టోబర్24, ప్రభాతవార్త**

దసరా ఉత్సవాల సందర్భంగా మండలంలోని కల్వల, ఉప్పరగూడెం గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సాంప్రదాయం ప్రకారం సోరకాయను కట్‌చేశారు. అనంతరం జమ్మిపూజ నిర్వహించారు. పాలపిట్టను తిలకించి సంతోష పడ్డారు. సాయంత్రం సమయంలో రావణాసురుని భారీ కటౌట్ ఏర్పాటు చేసి దహనం చేశారు. బందుమిత్రుల నడుమ విందులు ఆరగించి సంతోషంగా పండుగ సంబరాలు జరుపుకున్నారు.



# చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ

**చెన్నారావుపేట, అక్టోబర్ 24, ప్రభాతవారర్త**

స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం ఆయుధ పూజల నిర్వహించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎస్ఐ తోట మహేందర్ ఆధ్వర్యంలో పూజ కొనసాగించారు. చెడుపై జరిగిన మంచి విజయానికి సూచికగా పోలీసులు దోషులను శిక్షించి శాంతిభద్రతలను అదుపులో ఉండాలని ఆకాంక్షిస్తూ పోలీసులు తమ యొక్క తుపాకులు ఇతర వస్తువుల సామాగ్రికి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం వారు జమ్మి తీసుకొని కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తునికాకు బోనస్‌కు తూట్లు..?

**-అటవిశాఖలో కోట్ల బోనస్ .. కొళ్ళగొట్టిన అధికారులు -ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఇదే తంతు -అసలైన లబ్ధిదారులు చేరని బోనస్ డబ్బులు -అడ్డగోలు దారులకు అకౌంట్‌లలో లక్షలు పడ్డ వైనం -కళ్ళెదార్ల చేతివాటం అని దాటవేస్తున్న ఉన్నతాధికారులు**





**మేడారం, ప్రభాతవార్త :**

పైసా పెట్టుబడి లేకుండా అటవీలో ఒకరకమైన ప్రకృతి ప్రసాదించిన తునికాకును సేకరించి ప్రభుత్వానికి విక్రయించిన కూలీలకు ఇప్పటి వరకు డబ్బులు అందకపోవడం అటవీ శాఖలో ఉన్నతాదికారుల అవినీతి బాగోతమని ఆరోపణలు వస్తున్నాయి. కోట్లాది రూపాయలను ప్రభుత్వం ఎప్పుడో విడుదల చేసింది. అటవి శాఖలోని ఉన్నతాధికారులు తునికాకు బోనస్‌కు తూట్లు పొడిచారని, ఏజెన్సీ ప్రాంతంలోని పేద కూలీలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కేంద్రం వరకు వచ్చిన బోనస్ డబ్బులు ఇప్పటి వరకు కూలీలకు అందకపోవడం హాస్యాస్పదంగా ఉందుంటున్నారు. అడ్డగోలుదారులకు అకౌంట్‌లలో లక్షలు పడడం విచిత్రంగా ఉందంటున్నారు. తునికాకు బోనస్ వచ్చిందని తెలిసి సంబుర పడగా బ్యాంకుకు వెళ్ళి చూస్తే అకౌంట్‌లలో డబ్బులు లేవని చెప్తున్నారు. ఇదంతా మాయరూపకంగా మారిందని అటవీ శాఖ ఉన్నతాధికారులు తమ చేతి వాటం చూపించారని ఆరోపిస్తున్నారు. గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు దుగ్గి చిరంజీవి ములుగు జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, గణపురం, పస్ర, మేడారం, కొడిశల, బందాల గ్రామాల్లో వారం రోజులుగా పర్యటించారు. తునికాకు బోనస్‌పై వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అసలైన లబ్ధిదారులకు డబ్బులు చేరడం లేదని ఆరోపించారు. ఉన్నతాధికారుల వద్దకు వెళ్ళి బోనస్ విషయాన్ని నిలదీస్తే తునికాకు బోనస్ జాబితాను కళ్ళెదారులే చేతివాటం చూపారని మాటలు దాటవేస్తుండడం గమనార్హంగా ఉందంటున్నారు. ఇప్పటికైనా లబ్ధిదారుల నుండి సరైన జాబితాను సేకరించి డబ్బులు అందే విధంగా చూడాలని కోరారు. ఇదే నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తే ప్రతి మండల కేంద్రంలో ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి అటవీ శాఖ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## అభివృద్ధి చేస్తున్న బిజెపి వైపే ప్రజల చూపు



**గూడూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమం కోసం, దేశ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న బిజెపి వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, ఆ పార్టీ మహబూబాబాద్ అసెంబ్లీ అభ్యర్థి జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. పల్లెపల్లెకు బిజెపి..ఇంటింటికి హుసేన్‌నాయక్ నినాదంతో చేపట్టిన ప్రజా ఆశీర్వాదయాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని గాజులగట్టు గ్రామంలో ఆయన పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికుడిగా ఈ సారి తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తాను నిర్వహిస్తున్న పాదయాత్రలో గుర్తించిన సమస్యలన్నింటి పరిష్కారం దిశగా కృషి చేస్తానన్నారు. దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్, జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్, శ్రీశైలం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

**మల్లూరులో శ్రీలక్ష్మీనర్సింహా స్వామి పల్లకి సేవ**

**నేడు గ్రామాల్లో ఊరేగింపు, నిమజ్జనం**

**మంగపేట అక్టోబర్24, ప్రభాతవార్త**

మంగపేట మండలంలో శ్రీదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా 9రోజుల పాటు గ్రామాల్లో దుర్గా దేవిని విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రుల్లో ఒక్కో రోజు ఒక్కో రూపంలో 9రోజులు 9రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శన మిచ్చారు. విజయదశమి రోజున అమ్మవారిని మహిషాసురమర్ధిని అవతారంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా దసరా పండుగ రోజు కావడంతో ఉదయం నుండి పూజల అనంతరం సాయంత్రం ఆలయంలో ఉన్న జెమ్మి చెట్టు క్రింద భక్తులు కూర్చుని పూజారులు ప్రతాపురం శ్రీనివాసా చార్యులు, వంశీకుమారా చార్యులు ప్రత్యేకంగా షమీ పూజను నిర్వహించారు. అదే విధంగా మంగపేట శ్రీఉమాచంద్రశేఖర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు గ్రామంలోని వీధుల్లో అమ్మవారి విగ్రహాన్ని వాహనాల్లో ఊరేగించి గోదావరిలో నిమజ్జనం చేస్తారు. అదే విధంగా దసరా పండుగను పురష్కరించుకుని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకిలోకి ఊరేగింపుగా గుట్ట నుండి గ్రామంలో పురవీధుల్లో పల్లకిలో ఊరేగించారు. ఈకార్యక్రమంలో అర్చకులు, ఆలయ చైర్మెన్ నూతుల కంటి ముకుంధం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీల అభివృద్ధికి మరింత కృషి చేస్తా

### - బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త

రానున్న కాలంలో మైనార్టీల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోదరుల ప్రజాప్రతినిధులు, నరనంసపేట పట్టణంలో ఎంఎంఆర్ ఫంక్షన్‌హాల్ నందు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రితం ఎన్నికలోనఓల ప్రజలు నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం జరిగిందని ఆనాటి నుండి నేటి వరకు అందు బాగుండాలి అందులో ముస్లిం, మైనార్టీ సోదరులు ఉండాలని అనేక రకాలైన వసతులు వారికి అందించడం జరిగిందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మసీద్‌ల అభివృద్ధి కోసం 37 మసీదులకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్(ఎస్‌డీఎఫ్) కింద నిధులు మంజూరి చేయించి ఎలాంటి కాంట్రాక్టు లేకుండా ఎవరైతే పనులు చేస్తారో వారి ఎకౌంట్‌లోనే ప్రభుత్వం డబ్బులు వేశే విధంగా ప్రత్యేక జీవో తెప్పించి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సారి కూడా నన్ను అసెంబ్లీకి పంపాలని దానికి మీ ఆశీర్వాదం కావాలని ఈ సభముఖంగా మిమ్మల్ని కోరు కుంటు న్నానన్నారు. క్యాంప్ ఆఫీసులో ఇచ్చిన ప్రతి ప్రతిపాధనను సేకరించి దానికి అనుగుణంగా ఫండ్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ పనులకు సంబంధించి ప్రొసీడింగ్స్ ఎలక్షన్ కోడ్ ముందు రావడం జరిగింది, కాబట్టి మీ కమిటీ నిర్ణయించిన ప్రకారం మీరు పనులు చేసు కోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎలాంటి మత కల్లోలాలకు సంబంధించి వివాధాలకు తావులేదన్నారు. నేను ఎమ్మెల్యే కాకముందు మైనారిటల కోసం నర్సంపేట నియోజకవర్గంలో మైనార్టీ గురుకులం స్కూల్ కావాలని కేసిఆర్‌ని అడగగా దానికి ఆయన వెంటనే స్పందించి మైనారిటీ గురుకులం పాఠశాలను నర్సంపేటలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత దానిని ఇంటర్మీడియట్ వరకు అప్గ్రేడేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ పార్టీ నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మైనార్టీ గురుకులం కాలేజిని, డిగ్రీ అగ్రేడేషన్‌తో పాటు మైనార్టీ బాలుర గురుకులాన్ని కూడా నర్సంపేట నియోజకవర్గానికి తీసుకువస్తానని తెలియజేసుకుంటున్నానన్నారు. మైనార్టీల కోసం నేను నర్సంపేట పట్టణంలో షాదికానను మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టుకు వెళ్లి స్టే తీసుకొని వచ్చింది. ఈ విషయం తప్పైతే అల్లా నన్ను శిక్షిస్తాడు. ఇది నిజమైతే కాంగ్రెస్ లీడర్లకు అల్లా శిక్షిస్తాడన్నారు. మరోసారి నాకు మళ్లీ అవకాశం ఇస్తే నిత్యం మీతోనే ఉంటా మీ సమస్యలన్నీ తీరుస్తానన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, ఓడీసీఎంఎస్ చైర్మన్, జడ్పి కోఆప్షన్ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్లు, క్లస్టర్ బాధ్యులు, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ కమిటీ బాధ్యులు, కోఆప్షన్ బాధ్యులు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా విజయదశమి వేడుకలు

### -ఆయుధపూజలో పాల్గొన్న జిల్లా ఎస్పి దంపతులు

మహబూబాబాద్, అక్టోబర్24, ప్రభాతవార్త



మహబూబాబాద్‌లో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా సాయుధదళ కార్యాలయంలో శక్తికి రూపమైన టువంటి ఆయుధ కర్మాగారం నందు జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మిచెట్టుకు పూజలు చేసి పోలీస్ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ.. విజయదశమి ఉత్సవం విజయాలకు ప్రతీకగా అభివర్ణించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగిఉంటుందని అలాంటి విజ యాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం సందర్భంగా అందరికి సుఖసంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్‌శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజారక్షణలో ముందుంటూ ప్రజల మన్ననలు అందుకుంటూ పోలీస్‌శాఖ గౌరవం మరింత పెరిగేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి చెన్నయ్య, డిఎస్పి సత్యనారాయణ, తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబు, ఏఆర్ డిఎస్పి విజయ్‌ప్రతాప్, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వైభవంగా రావణ వధ

### పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సి, ఎంపి, మేయర్

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్

వరంగల్ మహానగరంలోని కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు దూపం సంపత్ ఆధ్వర్యంలో విజయదశమి రోజు రావణ వధ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర



మానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన వరంగల్ తూర్పు శాసన సభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి వారు రావణా సుర వధ ఏర్పాట్లు ఇంత గొప్పగా చేయడం చాలా సంతోష కమన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. గత సంవత్సరం నుంచి చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో సద్దుల బతుకమ్మకు దసరా ఉత్స వాలకు పది ఎకరాల స్థలాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అంతే కాకుండా గత సంవత్సరం రూ. 46 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్, మేయర్ గుండు సుధారాణి, ఎంపి పసునూరి దయాకర్, ఉత్సవ సమితి కన్వీనర్ మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి, బాంబుల కుమార్, కార్పొరేటర్లు తూర్పాటి సులోచన సారయ్య, ఓని స్వర్ణలత భాస్కర్, వస్కుల బాబు, బాలిన సురేష్, ఆర్టిఏ మెంబర్ గోరంటల మనోహార్, గుత్తికొండ నవీన్, ఓం ప్రకాశ్ కొలారియా, సిలువేరు థామస్, గోరంటల రాజు, వేముల నాగరాజు, దుబ్బ శ్రీనివాస్, సిలువేరు శ్రీనివాస్, ఉత్సవ సమితి దాతలు, ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.



# పండుగ సమయంలో ప్రయాణికుల రద్దీ

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్24, ప్రభాతవార్త



దసరా పర్వదినం సందర్భంగా ప్రయాణికుల రద్దీ విపరీతంగా కొనసాగుతుంది. పండుగ సెలవులు పూర్తి కావడంతో ప్రజలందరు తమ ఊరి నుండి తిరుగు పయానమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో మంగళవారం సాయంత్రం ఇంటర్‌సిటి ట్రైన్ సమయంలో బుకింగ్ కౌంటర్ వద్ద టికెట్ కొరకు ప్రయాణికులు బారులు తీరారు. గత వారం రోజుల నుండి పండుగ సంబరాలు పూర్తిచేసుకొని వెళ్లేక్రమంలో అందరు ఒకేసారి వెళ్లాల్సి రావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సెలవులు పూర్తి కావడంతో ఉద్యోగ రిత్య తప్పనిసరిగా వెళ్లాల్సి రావడంతో చేసేదేమి లేక టికెట్‌కోసం గంటలతరబడి వేచిఉండి టికెట్ తీసుకొని వెళ్తున్నారు.

# మా పూర్తి మద్దతు వినయ్‌భాస్కర్‌కే

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అభ్యర్థిత్వానికే సంపూర్ణ మద్దతు ప్రకటించిన టెంపుల్ ట్రి విల్లాస్ వాసులు, రెడ్డి సంఘం నాయకులు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినయ్ భాస్కర్‌ని భారీ మెజారిటితో గెలిపిస్తామని మూకుమ్మడిగా వాగ్ధానం చేసి హామి ఇచ్చారు. తదనంతరం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న ఎన్నికల్లో తనవంతుగా కృషి చేసి భారీ మెజారిటికి దోహదపడాలని ఆశిస్తూ ఒకొక్కక్కరు తమకు సాధ్యమైనంత వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రచారం చేసి ఈ 35 రోజులు తనకు అండగా నిలిస్తే రానున్న ఐదు సంవత్సరాలు ఎల్లవేళలా మీకు మీ కోసం కష్టపడుతానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ట్రీ విల్లాస్, ప్రెసిడెంట్ రాజిరెడ్డి, సెక్రటరీ మంత శ్రీనివాస్, కమిటీ మెంబర్స్ ఎం.సహోదర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, నరేందర్, మధుసూదన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ది చేసి చూపిస్తా

### : బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి

నర్సింహులపేట,అక్టోబర్ 24, ప్రభాతవార్త



డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు తనను అశీర్వధించి గెలిపించుకుంటే అభివృద్ధి చేసి చూపిస్తానని డోర్నకల్ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్ధి భూక్య సంగీత అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో దసర పండుగను పురష్క రించుకుని మండల ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# పెంబర్తి చెక్‌పోస్ట్

# ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వరంగల్ కమీషనరేట్ పోలీసులు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వరంగల్ పోలీస్ కమీషనర్ సిద్దమైనారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝూ సోమవారం అర్ధరాత్రి జనగాం జిల్లా పెంబర్తి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెప్ పోస్టు సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పోలీస్ కమీషనర్ చెక్ పోస్టు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమీషనర్ జనగాం రైల్వే స్టేషన్‌లో పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలను పర్యవేక్షించారు.



# ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే ఆరూరి

మొదటి పేజీ తరువాయి :



ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసిఆర్ పాల్గొననున్న వర్దన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ స్థలాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరిశీలించారు. గ్రేటర్ వరంగల్ 44 డివిజన్ పరిధిలోని భట్టుపల్కిలలోని ఎస్సార్ కళాశాల పక్కన ఉన్న మైదానంలో 27వ తేది మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించనున్న వర్దన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసిఆర్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు త దితరులు పాల్గొన్నారు.